


# వార్త వేకువ

తెలుగు దినపత్రిక

నిజం వైపు నిరంతరం...

PRGI No: TGTEL/26/A2290








ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : ఆవనగంటి అనిల్ కుమార్ సంపుటి : 01 సంచిక : 50 వెల : 4 పేజీలు : 08 శుక్రవారం 19 - 06 - 2026


## 'బ్రహ్మోస్ క్షిపణిని తమ సైన్యంలో చేర్చుకునేందుకు రష్యా ఆసక్తి'

- బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణిపై ఏరోస్పేస్ చీఫ్ జయతీర్థ్ జోషి కీలక వ్యాఖ్యలు
- బ్రహ్మోస్ క్షిపణిని రష్యా తమ సైన్యంలో చేర్చుకునేందుకు ఆసక్తి చూపిస్తోందని వెల్లడి



**వార్త వేకువ ,ఢిల్లీ, జూన్ 18 :** బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణిని తమ సైన్యంలో చేర్చుకోవడానికి రష్యా ఆసక్తిగా ఉందని బ్రహ్మోస్ ఏరోస్పేస్ చీఫ్ జయతీర్థ్ జోషి వ్యాఖ్యానించారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తిని పెంచేందుకు చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. గురువారం నాగ్‌పూర్‌లో సోలార్ ఇండస్ట్రీస్ ఇండియా లిమిటెడ్ తయారు చేసిన 100వ స్వదేశీ బూస్టర్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ క్రమంలో బ్రహ్మోస్ క్షిపణి గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. బ్రహ్మోస్ ప్రోగ్రామ్‌తో ఇప్పటికే స్థిరమైన పారిశ్రామిక భాగస్వాములు ఉన్నప్పటికీ, - మిగతా 2 లో

## దేశవ్యాప్తంగా కొత్తగా 3కోట్ల మందికి రేషన్ కార్డులు



- గుడ్ న్యూస్ చెప్పిన కేంద్రమంత్రి
- రేషన్ కార్డులపై కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి కీలక ప్రకటన
- భారీగా రేషన్ కార్డులను తొలగించినట్లు వెల్లడి
- త్వరలోనే కొత్తకార్డులు జారీ చేయనున్నట్లు స్పష్టీకరణ

**వార్త వేకువ ,ఢిల్లీ, జూన్ 18 :** దేశవ్యాప్తంగా అర్హులైన లబ్ధిదారులకు మరో 3 కోట్ల కొత్త రేషన్ కార్డులు జారీ చేసే అవకాశం ఉందని కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి వెల్లడించారు. పలు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) జాబితాల నుంచి 2.21 కోట్ల మంది అనర్హులను తొలగించిన నేపథ్యంలో కొత్త లబ్ధిదారులను చేర్చేందుకు - మిగతా 2 లో

## బంగ్లాదేశ్ లో 81 అడుగుల శ్రీరాముడి విగ్రహ నిర్మాణానికి బ్రేక్

- విగ్రహాన్ని బుల్డోజర్‌తో కూల్చేస్తామంటూ ఛాందసవాదుల హెచ్చరిక
- ఇస్లామిక్ గ్రూపుల బెదిరింపులతో పనులు నిలిపివేసిన ఆలయ కమిటీ
- హిందూ సంఘాల నిరసనలు, ర్యాలీలు
- మైనారిటీలకు రక్షణ కల్పించాలని ప్రభుత్వానికి పెరుగుతున్న విజ్ఞప్తులు



**వార్త వేకువ ,ఢిల్లీ, జూన్ 18 :** బంగ్లాదేశ్‌లో మత సామరస్యానికి విఘాతం కలిగించే పరిణామం చోటుచేసుకుంది. దేశంలోనే అత్యంత ఎత్తైనదిగా నిర్మిస్తున్న 81 అడుగుల శ్రీరాముడి విగ్రహ నిర్మాణ పనులను, ఇస్లామిక్ ఛాందసవాద గ్రూపుల నుంచి బెదిరింపులు రావడంతో తాత్కాలికంగా నిలిపివేశారు. - మిగతా 2 లో

## రోడ్డు ప్రమాదాల పెరుగుదలలో తెలంగాణ టాప్

- కేంద్రం నివేదికలో షాకింగ్ నిజాలు!
- 2024లో 13.5 శాతం పెరిగిన యాక్సిడెంట్లు.. కేంద్ర నివేదిక వెల్లడి
- ప్రమాదాలకు అతివేగమే ప్రధాన కారణమని గుర్తింపు
- మరణాల వృద్ధిరేటులోనూ దక్షిణ భారతంలో తెలంగాణ టాప్
- చిన్న ప్రమాదాల నమోదుతోనే సంఖ్య పెరిగిందంటున్న అధికారులు

## పేద, మధ్యతరగతి ప్రజలకు పారిశ్రామికాభివృద్ధి ఫలాలు అందాలి



- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- సీఎం అధ్యక్షతన పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశం
- ఇంధన, ఐటీ, ఎలక్ట్రానిక్స్, పర్యాటక, పెట్టుబడులు
- మౌలిక సదుపాయాలపై చర్చ
- దాదాపు 50కిపైగా ప్రాజెక్టులకు ఆమోదం తెలిపిన ఎస్ఐపీబీ

**వార్త వేకువ , అమరావతి, జూన్ 18 :** సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన 18వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశమైంది. ఈ నేపథ్యంలో పారిశ్రామికాభివృద్ధి ఫలాలు పేద, మధ్యతరగతి ప్రజలకు - మిగతా 2 లో



## ఏపీ లిక్కర్ స్కాం కేసులో మాజీ మంత్రి తనయుడి అరెస్ట్

- మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు కుమారుడు కారుమూరి సునీల్ అరెస్టు
- హైదరాబాద్‌లో సునీల్‌ను అదుపులోకి తీసుకున్న ఈడీ
- ఏపీ లిక్కర్ కుంభకోణంపై దర్యాప్తు
- వైసీపీ హయాంలో ఖజానాకు భారీ నష్టం వాటిల్లిందని ఈడీ ఆరోపణ

**వార్త వేకువ , అమరావతి, జూన్ 18 :** ఆంధ్రప్రదేశ్ లిక్కర్ కుంభకోణం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తును ముమ్మరం చేసింది. ఈ కేసులో భాగంగా మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు కుమారుడు కారుమూరి సునీల్‌ను ఈడీ - మిగతా 2 లో

## అనాథ పిల్లలకూ 'తల్లికి వందనం'

- మంత్రి నారా లోకేశ్ కీలక ఆదేశాలు
- పీఎంశ్రీ నిధుల వినియోగంలో దేశంలోనే ఏపీకి అగ్రస్థానం
- కేజీబీవీ హాస్టళ్లలో విద్యార్థినులందరికీ బంక్ బెడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశం
- అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌లలో తెలుగు అకాడమీ పుస్తకాల విక్రయానికి నిర్ణయం
- చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచన
- విద్యాశాఖపై అధికారులతో మంత్రి లోకేశ్ సమీక్ష



**వార్త వేకువ , అమరావతి, జూన్ 18 :** రాష్ట్ర విద్యా వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుడుతూ ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎంశ్రీ పథకం నిధుల వినియోగంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ప్రథమ స్థానంలో నిలవడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఉండవల్లిలోని తన నివాసంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సుదీర్ఘ సమీక్షలో ఈ ఘనత సాధించిన అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సంక్షేమం, అభ్యసన సామర్థ్యాల పెంపు, మౌలిక వసతుల కల్పనపై పలు ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు.రాష్ట్రవ్యాప్తంగా కడప మోడల్‌ను స్ఫూర్తిగా తీసుకుని ఈ ఏడాది 844 స్మార్ట్ కిచెన్ల నిర్మాణానికి తక్షణమే చర్యలు చేపట్టాలని మంత్రి లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ప్రారంభమైన 'సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర' కిట్ల పంపిణీని మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ (పీటీఎం) నాటికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అదేవిధంగా, రాష్ట్రంలోని 430 కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో (కేజీబీవీ) చదువుకుంటున్న 1,06,360 మంది విద్యార్థినులకు సౌకర్యవంతమైన వసతి కల్పించేందుకు 53,180 బంక్ బెడ్లను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. ఈ సదుపాయాన్ని ఏపీ రెసిడెన్షియల్ - మిగతా 2 లో

## ఎవరు అడ్డం పడ్డా భారత్ ఫ్యూచర్‌సిటీ నిర్మించి తీరుతాం

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- రంగారెడ్డి జిల్లా గుర్రంగూడలో వన మహోత్సవాన్ని ప్రారంభించిన సీఎం
- గుర్రంగూడ అర్బన్ ఎకో పార్క్ నమూనా సీఎంకు వివరించిన అటవీ అధికారులు
- హరిత నిధి ద్వారా నాగలింగం మొక్క నాటిన సీఎం



**వార్త వేకువ , హైదరాబాద్, జూన్ 18 :** ఎల్బీనగర్ ప్రాంతంలో 424 ఎకరాల విస్తీర్ణంలో పార్కు ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైడ్రాను తీసుకొస్తే దానిని భూతంగా చూపించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన మండిపడ్డారు. న్యాయంగా నిర్మాణాలు చేసిన వారికి జోలికి హైడ్రా వెళ్లదని స్పష్టం చేశారు. నాళాలు, చెరువులు, ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే మాత్రం హైడ్రా ఊరుకోదని ముఖ్యమంత్రి హెచ్చరించారు. చెరువులు కబ్జాలు చేయడం వల్లే కాలనీల్లో నీళ్లు నిల్వ ఉంటున్నాయన్న సీఎం, ప్రజలు ఈ విషయం గ్రహించాలన్నారు. రంగారెడ్డి జిల్లా గుర్రంగూడలో వనమహోత్సవాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించిన అనంతరం ప్రసంగించారు. ఢిల్లీలో గాలి, నీరు మట్టుత్తం విషమని అక్కడ నివసించలేమని, వర్షం వస్తే ముంబయి, బెంగళూరులో బయటకు రాలేని పరిస్థితి ఉందన్నారు. ఢిల్లీ, ముంబయి, బెంగళూరు పరిస్థితి హైదరాబాద్ నగరానికి రాకూడదనే తమ ప్రయత్నమని తెలిపారు.మూసీ అభివృద్ధి చేస్తామంటే విపక్షాలు అడ్డుకుంటున్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో మూసీ చుట్టుపక్కల ఉంటే దోమలు నోట్లోకెళ్లేవన్నారు. కాలుష్య రహిత వాతావరణం ప్రజలకు - మిగతా 2 లో



## రైతు బీమా ఎగ్గొట్టే కుట్ర

- 7,600 మృతుల కుటుంబాలకు బీమా డబ్బులు రాలేదు: జీవన్ రెడ్డి
- బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను కనుమరుగు చేయాలని చూస్తున్నారన్న జీవన్ రెడ్డి
- కాంగ్రెస్ నాయకులనే ప్రజలు కనుమరుగు చేస్తారని వ్యాఖ్య
- ఉన్న పథకాలను చెడగొట్టొద్దని హితవు

**వార్త వేకువ , హైదరాబాద్, జూన్ 18 :** తెలంగాణలో రైతు సమస్యలను అధికార కాంగ్రెస్ పార్టీ పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో రైతు - మిగతా 2 లో

## రైతు భరోసా నిధుల విడుదలకు డేట్ ఫిక్స్



- కేబినెట్ నిర్ణయాలను వెల్లడించిన ఉత్తమ్
- జూన్ 30న రేవంత్ చేతుల మీదుగా రైతు భరోసా నిధులు విడుదల చేస్తామన్న ఉత్తమ్
- 7 రకాల సన్న వడ్లకు బోనస్ ఇవ్వనున్నట్టు వెల్లడి
- నీట్ పరీక్ష రాసే విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామన్న మంత్రి

**వార్త వేకువ , హైదరాబాద్, జూన్ 18 :** తెలంగాణ సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈరోజు జరిగిన కీలక కేబినెట్ సమావేశంలో ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ భేటీ వివరాలను భారీ నీటి పారుదల శాఖ - మిగతా 2 లో

# సంపాదకీయం

## శాంతి కెరటాలు..!

అద్భుతం, మహాద్భుతం అంటున్నవారున్నారు, కనీసం సంతకాలు అయ్యేదాకా నిలుస్తుందా? అని శంకిస్తున్నవారూ ఉన్నారు. ఇజ్రాయెల్ అధినేత మరోపక్క కస్సుబుస్సులాడుతూ కళ్ళు ఉరిమి చూస్తూంటే, వందరోజులుగా సాగుతున్న ఓ సుదీర్ఘయుద్ధాన్ని ముగించేందుకు కుదిరిన ఈ పరిమిత అవగాహన మీద అనేక అనుమానాలు ఉండటం సహజం. అయినప్పటికీ, వందరోజులు దాటిన ఈ ఘర్షణ ముగింపు దిశగా ఇది తొలి అడుగు. మిగతా ప్రపంచమంతా ఆశగా ఎదురుచూస్తున్న ఒప్పందానికి దారులు తెరుచుకోవడం కచ్చితంగా సంతోషించాల్సిన పరిణామం. యుద్ధం ఆరంభించిన అమెరికా అధ్యక్షుడు ఇప్పటికి కనీసం ఓ నలభైసార్లు ఒప్పందానికి అడుగుదూరంలో ఉన్నామని, రేపోమాపో సంతకాలు అయిపోతాయన్నట్టుగా మాట్లాడటం, ఇరాన్ ఆ వ్యాఖ్యలను తేలికగా తీసిపారేయడం చూశాం. ఈ మారు ఇరాన్, మధ్యవర్తి పాకిస్థాన్ కూడా ఔను నిజమే అన్నందువల్ల ప్రపంచానికి నమ్మకం కలిగింది. ఒప్పందంలోని నిబంధనలు ఇవే అంటూ ఇరాన్ చెబుతున్నవాటికీ, విజయం నాదేనంటూ వీరంగం వేస్తూ ట్రంప్ అంటున్నదానికీ చాలా తేడాలు న్నాయి. లెబనాన్ సహా ఇరాన్ మిత్రపక్షాలపై తక్షణం యుద్ధం నిలిపివేయడం, అమెరికా నౌకాదళ దిగ్బంధాన్ని ముగించడం, ఇరాన్ చమురుపై విధించిన ఆంక్షలన్నీ ఎత్తివేసి మొత్తం సొమ్ము దానికే దక్కేట్టు చూడటం, ఇరాన్ పునర్నిర్మాణానికి 300 బిలియన్ డాలర్ల ప్రణాళికను అమెరికా ఆమోదించడం, స్తంభింపచేసిన సొమ్ములో సగం చర్చలకు ముందే ఇచ్చేయడం వంటివి ఈ అవగాహనకు ప్రాతిపదికలని ఇరాన్ చెబుతోంది. తమదే పైచేయిగా కనిపించడానికి ఉభయపక్షాలు తమ అనుకూలమైన అంశాలనే ప్రచారంలోకి తెస్తున్నాయి. ఇరాన్ కోరికల్లో తక్షణం అమలు చేయగలిగేవి కొన్ని నెరవేరుతున్న సూచనలతో పాటుగా, చమురు స్వేచ్ఛగా ప్రవహించనీ అంటూ ఘర్షణలకు ఏ మాత్రం తావులేని వాతావరణం కల్పిస్తున్నట్టుగా ట్రంప్ మాటలూ, చేతలూ ఉన్నాయి. అయితే, సదరు ముసాయిదాలో మూడుచోట్ల, మూడు సందర్భాల్లో లెబనాన్ అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించిన విషయాన్ని ఇరాన్ మరీమరీ గుర్తుచేస్తోంది. హిజ్బొల్లామీద ఈగవాలినా పరిస్థితి మొదటికొస్తుందనీ, అందువల్ల, ఈ అవగాహనలకూ, ఒప్పందాలకూ, మొత్తంగా యుద్ధాన్ని ముగించడానికీ బద్ధవ్యతిరేకి అయిన ఇజ్రాయెల్ అధినేత నెతన్యాహూను నియంత్రించాల్సిన బాధ్యత పూర్తిగా అమెరికా అధ్యక్షుడిదేనని ఇరాన్ హెచ్చరిస్తోంది. ఇక, టోల్ వసూలు చేస్తే తోలు తీస్తానని ట్రంప్ ఎన్ని ప్రగల్భాలకు పోయినా, సుంకాలు లేని స్వేచ్ఛాయుత సరఫరాలు అంటూ ఇప్పుడు ఏదో చెబుతున్నా, నిర్వహణ, పర్యావరణం ఇత్యాది ఖర్చుల పేరిట హోర్ముజ్ వసూళ్ళు కొనసాగుతాయన్నది ఇరాన్ ప్రకటన సారాంశం. ఇక, ఆ అరవైరోజుల చర్చాకాలమే అసలైనదీ, సంక్లిష్టమైనదీ. యురేనియం నిల్వలు, రాతలూ కోతలూ, మూడోపక్షం దగ్గర ఉంచడాలు, క్షిపణుల లెక్కలు, నియంత్రణలూ వంటి యుద్ధకారణాలైన అంశాలు తేలాల్సింది ఆ అరవైరోజుల్లోనే. ఈ ఒప్పందానికి ప్రప్రథమంగా సంతోషించాల్సింది నెతన్యాహూయే, ఇరాన్ దగ్గర అణ్వస్త్రం గనుక ఉండివుంటే కేవలం రెండుగంటల్లో నాశనమయ్యేది తొలిగా ఆయన దేశమేనంటూ ట్రంప్ ఓ వ్యాఖ్య చేశారు. అణ్వస్త్రం పేరిట తనను యుద్ధంలోకి లాగిన నెతన్యాహూపై ఎప్పటిలాగానే ఆగ్రహిస్తున్నట్టుగా ట్రంప్ కనిపిస్తున్నారు. లెబనాన్ సహా అని ట్రంప్ అంగీకరిస్తే, అది ఒప్పందంలో లేదనీ, ఉన్నా మాకు నిమిత్తం లేదనీ నెతన్యాహూ మంత్రులు మాట్లాడుతున్నారు. మాది ఆషామాషీ బనానా రిపబ్లిక్ కాదు, లెబనాన్, గాజా, సిరియాలనుంచి ఒక్క ఇజ్రాయెలీ సైనికుడు కూడా కదలడంటూ రక్షణమంత్రి సహా అక్కడి మితవాదులు, మతవాదులూ హెచ్చరికలు చేస్తున్నారు. చర్చలంటూ ఆరంభమే కాని ఉద్రిక్త వాతావరణాన్ని దాటి, మధ్యలో విఫలమైనా మళ్ళీ కొనసాగి, ఎట్టకేలకు ఈ దశకు చేరడం ప్రశంసనీయం. రెండు నెలలుగా కాల్పుల విరమణ అమలులో ఉన్నప్పటికీ, లెబనాన్ మీద ఇజ్రాయెల్ విరుగుబాటు కారణంగా పలుమార్లు ఉల్లంఘనలు జరగడం, ఇరాన్‌ను లొంగదీసే క్రమంలో అమెరికా కూడా గతవారం దాడులు చేయడం తెలిసిందే. శుక్రవారం జెనీవాలో సంతకాలు జరిగి, అరవైరోజుల చర్చల్లో సంక్లిష్టమైన అంశాలన్నీ కొలిక్కివచ్చి, యుద్ధభూమి నుంచి కాలువెనక్కుతీసుకోవాలన్న ట్రంప్ కోరిక ఎట్టకేలకు తీరాలని ఆశిద్దాం. మూడునెలల క్రితం యుద్ధానికి దిగుతూ ఆయన ప్రకటించిన లక్ష్యాల్లో ఏదీ నెరవేరకపోగా, ఆయన తెచ్చిపెట్టిన ఈ విపత్తుతో నిండామునిగిన మిగతా ప్రపంచం శాంతికోసం ఎంతో ఆశగా ఎదురుచూస్తోంది.

## అనాథ పిల్లలకూ 'తల్లికి వందనం'



**మొదటిపేజీ తరువాయి -** స్కూల్స్, కాలేజీలకు కూడా విస్తరించాలని సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోని 2,03,430 మంది విద్యార్థులకు కూడా కిట్లు పంపిణీ చేస్తున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు. తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలకు సైతం ప్రభుత్వ పథకాల ఫలాలు అందాలన్న లక్ష్యంతో మంత్రి లోకేశ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. 'తల్లికి వందనం' పథకాన్ని అనాథ పిల్లలకు కూడా వర్తింపజేయాలని, ఇందుకోసం వారి గార్డియన్ల వివరాలను కచ్చితత్వంతో సేకరించాలని ఆదేశించారు. ఒకవేళ ఎవరూ లేని పక్షంలో, ఆ నిధులను నేరుగా జిల్లా కలెక్టర్‌కు పంపి, వారి ద్వారా పిల్లలకు చేరేలా చూడాలన్నారు. అంతేకాకుండా, అనాథ పిల్లల పేరుపై బ్యాంకు ఖాతాలు తెరిచి, పథకం నిధులను నేరుగా జమ చేయాలని సూచించారు. వారి చదువు పూర్తయ్యాక ఆ మొత్తాన్ని వారు స్వేచ్ఛగా వినియోగించుకునేలా ఒక శాశ్వత విధానాన్ని రూపొందించాలని దిశానిర్దేశం చేశారు. ఇది వారి భవిష్యత్తుకు బలమైన ఆర్థిక భరోసా ఇస్తుందని మంత్రి అభిప్రాయపడ్డారు. పబ్లిక్ పరీక్షల్లో ఎక్కువమంది విద్యార్థులు గణితం, సైన్స్, తెలుగు సబ్జెక్టుల్లో విఫలమవుతున్నారని అధికారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన లోకేశ్, ఎట్టి పరిస్థితుల్లోనూ మాతృభాష తెలుగును విస్మరించవద్దని, ఈ విషయంలో ఉపాధ్యాయులను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. ఆయా సబ్జెక్టుల్లో బ్రిడ్జి కోర్సు మెటీరియల్ తయారుచేసి, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి అదనపు తరగతులు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా కర్నూలు, అనంతపురం, మార్కాపురం, అల్లూరి సీతారామరాజు, పోలవరం వంటి ప్రాంతాల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఉపాధ్యాయుల లభ్యతను సమీక్షించి కార్యాచరణ రూపొందించాలని స్పష్టం చేశారు. విద్యార్థుల హాజరు శాతం 95కి తగ్గకుండా, మధ్యాహ్న భోజనం నాణ్యతలో రాజీ పడకుండా చూడాలన్నారు. తెలుగు అకాడమీ ముద్రించే పాఠ్యపుస్తకాలను ప్రజలకు సులభంగా అందుబాటులోకి తెచ్చేందుకు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ఆన్‌లైన్ ప్లాట్‌ఫార్మ్‌ల ద్వారా విక్రయించాలని మంత్రి ఆదేశించారు. ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలల అనుమతుల్లో అనవసర నిబంధనలను తొలగించాలని, అదే సమయంలో వారు నిర్ణయించిన ఫీజుల వివరాలను స్కూళ్ల బయట బోర్డులపై ప్రదర్శించడంతో పాటు పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలని స్పష్టం చేశారు. హైస్కూలు విద్యార్థులకు త్వరగా క్రోమ్ బుక్స్‌తో కూడిన కంప్యూటర్ ల్యాబ్‌లు అందించాలని కూడా మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి శ్యామలరావు, ఉన్నత విద్యాశాఖ కమిషనర్ నారాయణ భరత్ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పేద, మధ్యతరగతి ప్రజలకు పారిశ్రామికాభివృద్ధి ఫలాలు అందాలి

**మొదటిపేజీ తరువాయి -** అందేలా చూడాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ సందర్భంగా ఇది ప్రభుత్వ ప్రధాన ఆశయమని సీఎం స్పష్టం చేశారు. కీలక ఆమోదాలు - పెట్టుబడులు: ఈ ఉన్నతస్థాయి భేటీలో ఇంధన, ఐటీ, ఎలక్ట్రానిక్స్, పర్యాటక, పెట్టుబడులు- మౌలిక సదుపాయాలు, పరిశ్రమలకు సంబంధించిన ప్రాజెక్టుల ప్రతిపాదనలపై సమగ్రంగా చర్చించారు. ఈ సమావేశంలో వివిధ కంపెనీల ఏర్పాటుకు అనుమతులిచ్చారు. దాదాపు 50కి పైగా ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. ఈ మేరకు మొత్తం రూ. 30,515 కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ భారీ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో కొత్తగా 29,677 ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. పరిశ్రమలు, కంపెనీలను కేవలం ధనికులు మాత్రమే స్థాపించగలరనే పాత భావన పోయేలా అధికారులు చొరవ తీసుకోవాలని అధికారులకు సీఎం సూచించారు. రాష్ట్రంలో సామాన్యులు సైతం పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేలా ప్రోత్సాహకరమైన ఎకో సిస్టంను రూపొందించాలని ఆదేశించారు. పారిశ్రామికాభివృద్ధి ద్వారా వచ్చే లబ్ధి ప్రతి సామాన్య పౌరుడికి అందేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఎస్ఐపీబీ సమావేశంలో మంత్రి లోకేశ్ మాట్లాడారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి వేగవంతం కావాలంటే భూకేటాయింపులు జరిగిన వెంటనే ప్రాజెక్టుల పనులు క్షేత్రస్థాయిలో ప్రారంభం కావాలని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. పరిశ్రమల స్థాపనలో ఎలాంటి జాప్యం జరగకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. రాష్ట్రానికి జీఎస్టీ, ఇతర వివిధ మార్గాల ద్వారా సమకూరుతున్న ఆదాయాన్ని పరిగణనలోకి తీసుకుని, ఏపీకి వచ్చే కొత్త పరిశ్రమలకు మెరుగైన ప్రోత్సాహకాలు అందించే అవకాశం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. దీనివల్ల రాష్ట్రం పెట్టుబడులకు మరింత అనుకూలమైన వేదికగా మారుతుందని పేర్కొన్నారు. యువతకు స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో, రాష్ట్రంలోని ఐటీఐ, పాలిటెక్నిక్ కాలేజీలను స్థానిక పరిశ్రమలతో మ్యాపింగ్ చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. భవిష్యత్ పరిశోధనలకు ప్రాధాన్యతనిస్తూ, విశాఖపట్నంలోని ఆంధ్రా విశ్వవిద్యాలయంలో రేర్ ఎర్త్ మినరల్స్ పరిశోధనలపై ప్రత్యేకంగా 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి లోకేశ్ ఈ సందర్భంగా ప్రకటించారు. ఎస్ఐపీబీ సమావేశానికి మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్, అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్, కందుల దుర్గేష్, పయ్యావుల కేశవ్, బీసీ జనార్ధన్ రెడ్డిలతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా కొత్తగా 3కోట్ల మందికి రేషన్ కార్డులు

**మొదటిపేజీ తరువాయి -** అవకాశం ఏర్పడిందని చెప్పారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన ఓ ప్రహ్లాద్ జోషి ఈ మేరకు వ్యాఖ్యానించారు. అనర్హుల తొలగింపు ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం కాకుండా రాష్ట్ర ప్రభుత్వాలే తమ ప్రమాణాల ప్రకారం నిర్వహించాయని ప్రహ్లాద్ జోషి స్పష్టం చేశారు. మరణించిన వ్యక్తులు, ఆదాయపు పన్ను చెల్లింపుదారులు, ఫోర్ వీలర్ వాహనాలు కలిగిన వారు సహా మొత్తం 8.51 కోట్ల మంది అనర్హుల జాబితాను కేంద్ర ఆహార మంత్రిత్వ శాఖ గుర్తించి రాష్ట్రాలకు పంపిందన్నారు. అందులో ఇప్పటివరకు 2.21 కోట్ల మందిని మాత్రమే రాష్ట్రాలు తొలగించాయని వివరించారు. కొన్ని రాష్ట్రాలు ఈ ప్రక్రియను పూర్తిచేయగా, మరికొన్ని రాష్ట్రాలు ఇంకా అనర్హులను గుర్తించే పనిలో ఉన్నాయని మంత్రి తెలిపారు. ప్రస్తుతం దేశంలో మొత్తం 79 కోట్ల మంది రేషన్ కార్డు లబ్ధిదారులు ఉన్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ లక్ష్యం ఖర్చు తగ్గించడం కాదని, నిజంగా అవసరమైన వారికి ఆహార ధాన్యాలు చేరేలా చూడడమేనని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన కింద 80 కోట్ల మందికి ఉచితంగా ఆహార ధాన్యాలు పంపిణీ చేసే లక్ష్యం యథావిధిగా కొనసాగుతోందని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థ డిజిటలీకరణ వల్లే లబ్ధిదారుల వివరాల ధ్రువీకరణ సులభమైందన్నారు. ప్రస్తుతం పీఎంజీకేవై కింద పంపిణీ అవుతున్న ఆహార ధాన్యాల్లో 98.5 శాతం ఆధార్ ధ్రువీకరణ, ఈ-పాయింట్ ఆఫ్ సేల్ (ఈ-పీఓఎస్) యంత్రాల ద్వారా అందుతున్నాయని చెప్పారు. ఆహార ధాన్యాల నిల్వ, పంపిణీ వ్యవస్థలో స్మార్ట్ గోదాములు, డిపోలు వంటి ఆధునిక సాంకేతికతలను ప్రవేశపెడుతున్నామని ప్రహ్లాద్ జోషి చెప్పారు. పూర్తిస్థాయి డిజిటల్ పంపిణీ వ్యవస్థ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు. కొవిడ్ తర్వాత ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన సహా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు కారణంగా సుమారు 25 కోట్ల మంది కడు పేదరికం నుంచి బయటపడ్డారని పేర్కొన్నారు. దీనిని ఐఎమ్ఎఫ్, నీతి ఆయోగ్ వంటి అంతర్జాతీయ సంస్థలు కూడా ప్రస్తావించాయని మంత్రి చెప్పారు. ఈ ఏడాది ఆహార సబ్సిడీ భారం పెరిగే అవకాశం ఉన్నప్పటికీ, కేటాయించిన బడ్జెట్‌తోనే ప్రభుత్వం నిర్వహించగలదని ఆయన వెల్లడించారు .ఇదిలా ఉండగా, కొద్ది రోజుల క్రితం ఏపీ పర్యటనకు వచ్చిన ప్రహ్లాద్ జోషి కీలక ప్రకటన చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో పౌరసరఫరాల బియ్యం పక్కదారి పట్టకుండా బస్తాలపై క్యూఆర్ కోడ్ ముద్రించడంతో పకడ్బందీగా సరఫరా జరుగుతోందన్నారు. ఈ



పైలట్ ప్రాజెక్టును ముఖ్యమంత్రి చంద్రబాబు బాగా పర్యవేక్షించడంతో విజయవంతమైందని చెప్పారు. ఈ స్ఫూర్తితోనే దేశవ్యాప్తంగా ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సీఐ)కు చెందిన బియ్యం బస్తాలపై క్యూఆర్ కోడ్ ముద్రించడాన్ని అమలు చేస్తామని వెల్లడించారు. తిరుపతి పర్యటనకు వచ్చిన ప్రహ్లాద్ జోషి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు.

## 'బ్రహ్మోస్ క్షిపణిని తమ సైన్యంలో చేర్చుకునేందుకు రష్యా ఆసక్తి'

**మొదటిపేజీ తరువాయి -** మాస్కో ఈ క్షిపణిపై ఆసక్తి వ్యక్తం చేసిందని జయతీర్థ్ జోషి వెల్లడించారు. రష్యా తన సాయుధ దళాల్లోకి బ్రహ్మోస్‌ను చేర్చుకుంటుందా? అనే ప్రశ్న అడగ్గా, అదే విషయంపై చర్చలు కొనసాగుతున్నాయని తెలిపారు. "రష్యా ప్రభుత్వం బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణిని తమ సైన్యంలో చేర్చుకోవడానికి ఆసక్తిగా ఉందని తెలిసింది. కానీ రష్యాకు ఇప్పటికే స్థిరపడిన పారిశ్రామిక భాగస్వాములు ఉన్నారు. అయితే ప్రస్తుత పరిస్థితికి అనుగుణంగా బ్రహ్మోస్ క్షిపణిని తమ సైన్యంలో భాగంగా చేసుకోవాలనుకుంటోంది. ఈ విషయంపై మేము రష్యాతో చర్చలు జరుపుతున్నాం" అని జయతీర్థ్ జోషి స్పష్టం చేశారు. భవిష్యత్తులో రష్యాకు అవసరమైన క్షిపణులను భారత్ సరఫరా చేస్తుందా? అని ప్రశ్న అడగ్గా, దానికి జయతీర్థ్ జోషి ఆసక్తికర సమాధానమిచ్చారు. రష్యాలో ప్రస్తుతం ఉన్న ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడంలో భారత పరిశ్రమ కీలక పాత్ర పోషించగలదని అభిప్రాయపడ్డారు. 25 సంవత్సరాల అభివృద్ధి, పరీక్షలు, కార్యాచరణ ద్వారా అత్యంత వేగవంతమైన సూపర్‌సోనిక్ బ్రహ్మోస్ క్షిపణి ఖ్యాతి గడించిందని తెలిపారు. ఇది కొనుగోలుదారుల్లో విశ్వాసాన్ని బలోపేతం చేయడానికి సహాయపడిందని అన్నారు. బ్రహ్మోస్ క్షిపణి ఆపరేషన్ సిందూర్‌లో చూపించిన కార్యాచరణను జోషి ప్రస్తావించారు. వియత్నాంకి బ్రహ్మోస్ క్షిపణులు ఎగుమతికి సంబంధించిన చర్చలు తుది దశకు చేరుకున్న తరుణంలో జయతీర్థ్ జోషి ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ ఒప్పందం ఖరారు కావడానికి ఇంకా కొన్ని అనుమతులు మాత్రమే రావాల్సి ఉందన్నారు. అదే సమయంలో తూర్పు, పశ్చిమ ప్రాంతాలకు చెందిన అనేక ఇతర దేశాలతో కూడా చర్చలు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. "బ్రహ్మోస్ క్షిపణితో సాధారణంగా భూమిపై లేదా నౌక, ఇతర వేదికల నుంచి ఒక అనుకరణ (సిమ్యులేటెడ్) పరీక్షను నిర్వహిస్తుంటాం. కానీ ఆపరేషన్ సిందూర్ సమయంలో బ్రహ్మోస్ క్షిపణితో ఒక ప్రత్యక్ష పరీక్ష నిర్వహించాం. ఇది దేశానికి, ప్రపంచానికి తెలిసిన ఒక విజయగాథ. ఈ విజయం దేశ ప్రజలకు చాలా కీలకం. సాధారణంగా తయారైన క్షిపణిని వాస్తవ పరిస్థితుల్లో పరీక్షించడం జరగదు. కానీ శత్రువుపైనే క్షిపణిని పరీక్షించే అవకాశం లభించడం ఇదే మొదటిసారి" అని జయతీర్థ్ జోషి పేర్కొన్నారు. సరిహద్దుల సంరక్షణకు, శత్రు దాడులను నిరోధించడానికి స్వీయ సాంకేతికతతో భారత్ అభివృద్ధి చేసుకున్న అత్యంత శక్తిమంతమైన ఆయుధం, ఆత్మనిర్భరతకు నిలువెత్తు సాక్ష్యంగా బ్రహ్మోస్ క్షిపణి నిలుస్తోంది. అధిక వేగం, దూరం, కచ్చితత్వం దీని ప్రత్యేకతలుగా చెప్పొచ్చు. భూతల, గగనతల, సముద్రతలాల నుంచే కాకుండా సముద్ర గర్భం నుంచి కూడా దూసుకొచ్చి శత్రు దేశాల లక్ష్యాలను ధ్వంసం చేయడం బ్రహ్మోస్ క్షిపణి ప్రత్యేకత. ఈ క్షిపణిని భారత రక్షణ రంగ సంస్థ డీఆర్‌డీఓ, రష్యా ఎన్‌పీఓ మషినోస్ట్రోయెనియా సంయుక్తంగా అభివృద్ధి చేశాయి. కాగా, ఇండియా 'ఆత్మనిర్భర్ భారత్' చొరవ కింద స్వదేశీ రక్షణ రంగ తయారీని బలోపేతం చేస్తూనే, ప్రపంచ ఆయుధ మార్కెట్‌లో తన ఉనికిని విస్తరించాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో బ్రహ్మోస్ క్షిపణి భారతదేశ అత్యంత ముఖ్యమైన రక్షణ ఎగుమతుల్లో ఒకటిగా నిలుస్తోంది. అందుకే ఇటీవల కాలంలో ఈ క్షిపణి ఎగుమతులు పెరిగాయి. అలాగే దీనికి డిమాండ్ కూడా పెరిగింది.

## ఏపీ లిక్కర్ స్కాం కేసులో మాజీ మంత్రి తనయుడి అరెస్ట్

**మొదటిపేజీ తరువాయి -** అధికారులు గురువారం హైదరాబాద్‌లో అరెస్టు చేశారు. అనంతరం తదుపరి విచారణ నిమిత్తం ఆయన్ను ఈడీ కార్యాలయానికి తరలించారు. సునీల్ అరెస్టుతో ఈ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీఎస్‌బీసీఎల్) మద్యం రవాణా టెండర్లలో భారీ అవకతవకలు జరిగాయని, దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం వాటిల్లిందని ఈడీ ఆరోపిస్తోంది. సిగ్మా సప్లై చైన్ సొల్యూషన్స్ వంటి కొన్ని సంస్థలకు అనుకూలంగా టెండర్ నిబంధనలను నిబంధనలకు విరుద్ధంగా మార్చారని, తద్వారా ప్రభుత్వ ఆదాయానికి సుమారు రూ.195 కోట్ల మేర గండికొట్టారని ఈడీ అంచనా వేసింది.

## బంగ్లాదేశ్ లో 81 అడుగుల శ్రీరాముడి విగ్రహ నిర్మాణానికి బ్రేక్

**మొదటిపేజీ తరువాయి -** ఈ పరిణామాల నేపథ్యంలో, హిందూ మైనారిటీ వర్గాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళనలకు దిగాయి. ఫలితంగా అక్కడ మైనారిటీల భద్రతపై మరోసారి నీలినీడలు కమ్ముకున్నాయి. ఉత్తర బంగ్లాదేశ్‌లోని గైబంధా జిల్లా, పలాశ్‌బరి ఉపజిల్లాలో ఉన్న శ్రీ శ్రీ రాధా గోవింద, కాళీ ఆలయ ప్రాంగణంలో ఈ విగ్రహాన్ని నిర్మిస్తున్నారు. ఆలయ కమిటీ సుమారు 220 మిలియన్ల టాకాల (దాదాపు రూ. 15.6 కోట్లు) వ్యయంతో ప్రైవేటుగా ఈ పనులు చేపట్టింది. ఇప్పటికే 80 శాతం నిర్మాణం పూర్తయింది. ఈ క్రమంలో, శుక్రవారం ప్రార్థనల అనంతరం కొన్ని రాడికల్ గ్రూపులు శ్రీరాముడి చిత్రపటాలపై బూట్లు విసురుతూ, నిర్మాణాన్ని బుల్డోజర్‌తో కూల్చివేస్తామని బెదిరించినట్లు సామాజిక మాధ్యమాల్లో వీడియోలు వైరల్ అయ్యాయి. ఈ బెదిరింపులతో భయాందోళనకు గురయ్యామని, అందుకే పనులు నిలిపివేసినట్లు ఆలయ అధ్యక్షుడు హరిదాస్ చంద్ర దాస్ తెలిపారు. "మేము తీవ్ర భయాందోళనలకు లోనవుతున్నాం. ప్రధాని తారిఖ్ రెహమాన్, అధికారులు మాకు రక్షణ కల్పించి, పనులు తిరిగి ప్రారంభించేలా చూడాలి" అని ఆయన విజ్ఞప్తి చేశారు. సామాజిక సామరస్యాన్ని కాపాడేందుకే ప్రస్తుతం ఈ నిర్ణయం తీసుకున్నామని ఆలయ సలహాదారు శ్యామ్‌లాల్ కుమార్ మహంత వివరించారు. విగ్రహ నిర్మాణాన్ని నిలిపివేయడాన్ని నిరసిస్తూ ఢాకా యూనివర్సిటీకి చెందిన హిందూ విద్యార్థులు జూన్ 16న కాగడాల ర్యాలీ నిర్వహించారు. బెదిరింపులకు పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి, నిర్మాణ పనులను తిరిగి ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ప్రముఖ రచయిత్రి తస్లీమా నస్రీన్ స్పందిస్తూ, గతంలో తాలిబన్లు బమియాన్ బుద్ధ విగ్రహాలను కూల్చివేసిన ఉదంతాన్ని గుర్తుచేశారు. బంగ్లాదేశ్ హిందూ బౌద్ధ క్రిస్టియన్ యూనిటీ కౌన్సిల్ కూడా దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరింది.

## ఎవరు అడ్డం పడ్డా భారత్ ఫ్యూచర్‌సిటీ నిర్మించి తీరుతాం

**మొదటిపేజీ తరువాయి -** ఇవ్వాలనే తాము ప్రయత్నిస్తున్నామని, నగర అవసరాల కోసం 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామన్నారు. ఫ్యూచర్ లేని నేతలు ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని చెబుతున్నారని రేవంత్ రెడ్డి మండపడ్డారు. అలా చెప్పిన ఆయన ఈసారి సిద్దిపేటలో గెలవడన్నారు. వాళ్ల ఫ్యూచర్‌ను ప్రజలు నిర్ణయిస్తే ఫాంహౌస్‌కు పరిమితమయ్యారన్నారు. కల్వకుంట వాళ్ల కడుపు నిండా కాలకూట విషమేనని రేవంత్ రెడ్డి అభివర్ణించారు. మూసీలో కాలుష్యం కంటే కల్వకుంట వాళ్ల కడుపులో కాలుష్యమే ఎక్కువని రేవంత్ రెడ్డి అన్నారు. అందుకే ప్రజలు వాళ్లకు బుద్ధిచెప్పారన్నారు. ప్రజలు మురికిలోనే పొర్లాలని వాళ్లు భావిస్తున్నారన్నారు. ఎవరేమనుకున్నా మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. సబర్మతి, యమునా కంటే గొప్పగా మూసీ ప్రక్షాళన చేస్తామన్నారు. చెరువులు, నాళాలు ఆక్రమిస్తే వీపులకు సున్నం పెడతామన్నారు. చెరువులు, నాళాలు ఆక్రమిస్తే వీపులకు సున్నం పెడతామన్నారు. ఎవరు అడ్డంపడి దొర్లినా, ఎండ్రిన్ తాగినా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తామన్నారు.

## రైతు భరోసా నిధుల విడుదలకు డేట్ ఫిక్స్



**మొదటిపేజీ తరువాయి -** మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకరుల సమావేశంలో వెల్లడించారు. "వానాకాలం రైతు భరోసా నిధులను విడుదల చేయాలని కేబినెట్ నిర్ణయించింది. జూన్ 30వ తేదీన మధిరలో నిర్వహించబోయే 'రైతు సమ్మేళనం' బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి ఈ నిధులను నేరుగా విడుదల చేస్తారు. మార్కెట్ డిమాండ్ మేరకు 7 రకాల సన్న వడ్లకు బోనస్ ఇవ్వాలని కూడా కేబినెట్ నిర్ణయించింది" అని తెలిపారు. తెలంగాణ నుండి కేంద్రం తక్కువ ధాన్యం సేకరించడం సరికాదని అన్నారు.. ఎరువుల కోటా, రామగుండం యూరియాలో రాష్ట్రానికి సింహభాగం కేటాయింపు, హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 అనుమతులు, ఐఆర్ఎఫ్ సీ రుణాల విడుదలపై త్వరలోనే మంత్రుల బృందం ఢిల్లీ వెళ్లనుందని చెప్పారు. రాష్ట్రాభివృద్ధి కోసం బీజేపీ ఎంపీలు కూడా కలిసి రావాలని పిలుపునిచ్చారు. జూన్ 21న జరిగే నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కేబినెట్ నిర్ణయించిందని చెప్పారు. ఇకపై అంతా డిజిటల్ కేబినెట్ నిర్వహిస్తామన్నారు.

## రోడ్డు ప్రమాదాల పెరుగుదలలో తెలంగాణ టాప్



**మొదటిపేజీ తరువాయి -** దేశంలోని ఇతర ప్రధాన రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో రహదారి ప్రమాదాలు ఆందోళనకర స్థాయిలో పెరుగుతున్నాయి. కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా గణాంకాలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. 2023లో రాష్ట్రవ్యాప్తంగా 22,903 రోడ్డు ప్రమాదాలు నమోదు కాగా, 2024 నాటికి ఆ సంఖ్య 25,986కి చేరింది. కేవలం ఏడాది కాలంలోనే ప్రమాదాల సంఖ్య 13.5 శాతం పెరగడం గమనార్హం. ఇది జాతీయ సగటు వృద్ధి రేటు (1.5 శాతం) కంటే చాలా రెట్లు అధికంగా ఉండటం గమనార్హం. ఈ ప్రమాదాల్లో కారణంగా సంభవిస్తున్న మరణాల సంఖ్య సైతం భారీగానే ఉంది. 2024లో రాష్ట్రంలో జరిగిన వివిధ ప్రమాదాల్లో సుమారు 7,900 మంది ప్రాణాలు కోల్పోయారు. మరణాల వృద్ధి రేటు (3.7 శాతం) దక్షిణ భారతదేశంలోని ఇతర రాష్ట్రాల్లో కంటే తెలంగాణలోనే అత్యధికంగా నమోదైంది. ఈ ప్రమాదాలకు ప్రధాన కారణంగా మితిమీరిన వేగాన్ని అధికారులు గుర్తించారు. ఒక్క అతివేగం వల్లే 7,500 కంటే ఎక్కువ ప్రమాదాలు జరగ్గా, సుమారు 2,760 మంది మృత్యువాత పడ్డారు. వీటితో పాటు హిట్ అండ్ రన్ కేసులు, వాహనాలను వెనుక నుంచి లేదా పక్క నుంచి ఢీకొట్టడం వంటి ఘటనల కూడా వేలాది మంది మరణాలకు కారణమవుతున్నాయి. అయితే, ప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరగడంపై రవాణా శాఖ (ఆర్టీఏ) అధికారులు భిన్నమైన వాదన వినిపిస్తున్నారు. గతంలో నమోదు కాని చిన్న చిన్న ప్రమాదాలను కూడా ప్రస్తుతం రికార్డు చేస్తుండటం వల్లే గణాంకాలలో ఈ పెరుగుదల కనిపిస్తోందని వారు చెబుతున్నారు. రహదారి భద్రతను మెరుగుపరిచేందుకు ఇప్పటికే జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తద్వారా రోడ్ల ఇంజినీరింగ్ లోపాలను సరిదిద్దడం, నిబంధనల అమలును కట్టుదిట్టం చేయడం మరియు ప్రమాద సమయాల్లో తక్షణ అత్యవసర స్పందన వంటి చర్యలు చేపడుతున్నట్లు అధికారులు వెల్లడించారు.

## రైతు బీమా ఎగ్గొట్టే కుట్ర



**మొదటిపేజీ తరువాయి -** బీమా పథకాన్ని ఎగ్గొట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను కనుమరుగు చేయాలని చూస్తే... ప్రజలు ఈ కాంగ్రెస్ నాయకులనే కనుమరుగు చేస్తారని అన్నారు. రాష్ట్రంలో వివిధ కారణాలతో దాదాపు 7,600 మంది రైతులు మరణిస్తే... వారికి అందాల్సిన రైతు బీమా డబ్బులు ఇప్పటివరకు రాలేదని జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎల్ఐసీకి ఇన్స్యూరెన్స్ ప్రీమియం సకాలంలో చెల్లించకపోవడం వల్లే ఈ క్లెయిమ్స్ ఆగిపోయాయనే వార్తలు వస్తున్నాయన్నారు. ఇది కేసీఆర్ తీసుకొచ్చిన పథకం కాబట్టే... దీనిని ఎలాగైనా మూలనపడేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర చేస్తోందని మండిపడ్డారు. చేతనైతే కొత్త పథకాలు తేవాలి తప్ప, ఉన్న పథకాలను చెడగొట్టవద్దని హితవు పలికారు. మొత్తం 33 రకాల వడ్లు ఉంటే.. ప్రభుత్వం కేవలం 7 రకాల వడ్లను మాత్రమే బోనస్‌కు గుర్తిస్తోందన్నారు. అయితే ఈ 7 రకాల వడ్లు సాగు చేస్తే ఎకరానికి కేవలం 20 క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వస్తుందని, అదే మిగతా 26 రకాల వడ్లు వేస్తే ఎకరానికి ఏకంగా 30 క్వింటాళ్ల పంట పండుతుందని చెప్పారు. ప్రభుత్వం చెప్పిన ఆ 7 రకాల వడ్లు పండించడం వల్ల రైతులు ఎకరానికి 10 క్వింటాళ్ల దిగుబడి నష్టపోతారని... అంటే ఒక్కో రైతు ఎకరానికి దాదాపు రూ. 24 వేల ఆదాయం కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు.

వార్త వేకువ
తెలుగు దినపత్రిక · నిజం వైపు నిరంతరం...
శుక్రవారం 19 - 06 - 2026

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణ పురోగతిని పరిశీలించిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి




**వలిగొండ జూన్ 18 (వార్త వేకువ) :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఈరోజు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) జి. జలందర్ రెడ్డి , డీఈ హౌసింగ్, ఏఈ హౌసింగ్ అధికారులు మరియు సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులతో కలిసి లోతుకుంట మరియు నర్సాయిగూడెం గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహ నిర్మాణాల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా గుడిసెల్లో నివసిస్తున్న లబ్ధిదారుల పరిస్థితిని ప్రత్యక్షంగా తెలుసుకుని, ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గృహ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి, నిర్ణీత గడువులోపు పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులను ప్రోత్సహించారు. ప్రభుత్వం పేదల గృహావసరాలను తీర్చేందుకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని శాశ్వత గృహాలను నిర్మించుకోవాలని ఎంపీడీవో జలేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ శాఖ అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## మానవీయ వృద్ధాశ్రమంలో, వృద్ధులకు పాలు పండ్లు, అన్నదానం కార్యక్రమం చేసిన మాజీ ఎంపీటీసీ దుర్గ భవాని కృష్ణార్జునరావు



**భద్రాద్రి జిల్లా జూన్ 18 (వార్త వేకువ) :** అశ్వాపురం మండల బిఆర్ఎస్ పార్టీ,మాజీ అధ్యక్షుడు కందుల కృష్ణార్జునరావు, అత్తగారి, ప్రథమ వర్ధంతి సందర్భంగా మండలంలోని సీతారాంపురం గ్రామం లో మానవీయ వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు,మాజీ ఎంపిటిసి,కందుల దుర్గ భవాని కృష్ణార్జునరావు దంపతులు, పాలు పండ్లు పంపిణీ, చేసి.అనంతరం వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమం నిర్వాహకులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవీయ వృద్ధుల ఆశ్రమం ఉపాధ్యక్షుడు ధైదా నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి కమటం వెంకటేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు సజ్జ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రధాన సెంటర్లో ఏర్పాటు చేయాలి

### మాల జన సమితి నాయకులు డిమాండ్



**భద్రాద్రి జిల్లా జూన్ 18 (వార్త వేకువ)** :అశ్వాపురం మండల కేంద్రంలో కాల్వ బజార్ నందు, మాల జన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో, పినపాక నియోజకవర్గ మాల జన సమితి కన్వీనర్ చెట్టి సురేష్ మాట్లాడుతూ అశ్వాపురం మెయిన్ రోడ్డు నందు ఎటువంటి ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా నిర్మించుకున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, విగ్రహాన్ని తొలగించడం, అత్యంత దారుణమని,ఆర్ అండ్ బి, శాఖ అధికారులు అత్యుత్సాహంతో, ప్రదర్శించి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని, మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లో నుండి,తొలగించారని, దీన్ని తీవ్రంగా,మాల జన సమితి ఖండిస్తుందని తెలిపారు.కావున తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు, ఈ అంశంపై విచారణ జరిపి,ఆర్ అండ్ బి,శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని,మాల జన సమితి కన్వీనర్ చెట్టి సురేష్ డిమాండ్ చేశారు. ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన మహనీయుని విగ్రహాన్ని అవమానపరిచే విధంగా అధికారులు వ్యవహరించవద్దని దళితుల సహనాన్ని చేతకానితనంగా చూడొద్దని హెచ్చరిస్తూ.ఎక్కడ నుండి డాక్టర్ బి.ఆర్, అంబేద్కర్, విగ్రహాన్ని తొలగించారో, ప్రభుత్వం అధికారికంగా పర్మిషన్లు ఇచ్చి అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించాలని ఈ సందర్భంగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో చెట్టి మల్లేష్ మేకల భాస్కర్ జూపల్లి ధ్రువ కుమార్ రావుల అజయ్ చెట్టి మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాయం ని మర్యాదపూర్వకంగా కలిసిన సీఐ సిలివేరు ఎల్లయ్య,



**భద్రాద్రి జిల్లా జూన్ 18 (వార్త వేకువ) :** అశ్వాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) గా బాధ్యతలు స్వీకరించిన సిలివేరు ఎల్లయ్య, గురువారం, మణుగూరు పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు, పాయం, వెంకటేశ్వర్లు,ని, మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వాపురం పోలీస్ స్టేషన్ లో నూతన బాధ్యతలు చేపట్టిన సీఐ. సిలివేరు ఎల్లయ్య,కు శుభాకాంక్షలు తెలియజేసి, మండలంలోని ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో సమర్థవంతంగా పనిచేయాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## భవిత భవనం ప్రారంభోత్సవం లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**భద్రాద్రి జిల్లా జూన్ 18 (వార్త వేకువ) :** మణుగూరు మండల కేంద్రంలోని ఎం.డి.ఓ కార్యాలయ ఆవరణలో రూ.3 లక్షల వ్యయంతో పునర్నిర్మించిన భవిత భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు భవనాన్ని ప్రారంభించి మాట్లాడారు. దివ్యాంగులు, ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు మరియు వారి కుటుంబాలకు మెరుగైన సేవలు అందించేందుకు భవిత కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు అవసరమైన సౌకర్యాలను మరింత మెరుగుపరచేందుకు కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు.భవిత భవనం పునర్నిర్మాణం ద్వారా సేవల నాణ్యత పెరగడంతో పాటు లబ్ధిదారులకు మరింత అనుకూల వాతావరణం కల్పించబడుతుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్, ఎంపీడీవో, ఎంఈఓ, అధికారులు, స్వర్ణ జ్యోతి, ఐ ఈ ఆర్ పి, లు నాగశ్రీ, వీరు నాయక్, మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాకు ఉపసర్పంచు లందరూ తరలి రావాలి

### ఉప సర్పంచుల ఫోరంజిల్లా అధ్యక్షులు సుర్కంటి శ్రీధర్ రెడ్డి



**చౌటుప్పల్,జూన్18 (వార్త వేకువ) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఉప సర్పంచుల పోరం అధ్యక్షులు సుర్కంటి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద చలో హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాకు ఉపసర్పంచులందరూ తరలి వెళ్లాలని వాల్ పోస్టర్ విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మజ్జిగ నరేష్,రాష్ట్ర కార్యదర్శి చిన్నం బాలరాజు కురుమ,జిల్లా కార్యదర్శి రవి నాయక్,కార్యదర్శి బోదాసు స్వాతి వెంకటేష్ మరియు వివిధ మండలాల అధ్యక్షులు గ్రామాల

## అంతర్జాతీయ వేదికపై తెలుగు వైద్యురాలి పరిశోధనకు అరుదైన గుర్తింపు

### క్యాన్సర్ రోగుల సంరక్షణలో హైదరాబాద్ వీసీజీ క్యాన్సర్ ఆసుపత్రి సరికొత్త మైలురాయి!

**హైదరాబాద్.జూన్ 18 (వార్త వేకువ) :** గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ బారిన పడి, రేడియోథెరపీ చికిత్స తీసుకున్న మహిళల పునరావాసం మరియు వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడంపై హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ఆరతి అర్ధ చేసిన విశేష పరిశోధనకు అంతర్జాతీయ స్థాయిలో అత్యున్నత గుర్తింపు లభించింది. ప్రతిష్టాత్మక 'జూమీా గైనకాలజికల్ క్యాన్సర్స్ కాంగ్రెస్' వేదికపై ఆమె సమర్పించిన పరిశోధనా పత్రానికి అంతర్జాతీయ మెరిట్ అవార్డు దక్కింది.



**పరిశోధన నేపథ్యం – రోగుల సమస్యలు:**

గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌కు రేడియోథెరపీ చికిత్స అందించిన తర్వాత చాలా మంది మహిళల్లో 'వెజైనల్ స్టెనోసిస్' అనే దీర్ఘకాలిక దుష్ప్రభావం కనిపిస్తుంది. ఇది మహిళల్లో తీవ్రమైన శారీరక, మానసిక వేదనకు మరియు లైంగిక సమస్యలకు దారితీస్తుంది. ఈ సమస్య నివారణకు 'వెజైనల్ డైలేటర్ థెరపీ ' అత్యంత అవసరమైనప్పటికీ, అవగాహన లోపం, సామాజిక అడ్డంకులు మరియు ప్రభుత్వ ఆసుపత్రులలో డైలేటర్ కిట్లు అందుబాటులో లేకపోవడం వల్ల గతంలో దీని వినియోగం శూన్యంగా ఉండేది.

**వీసీజీ ఆసుపత్రిలో నాణ్యత పెంపుదల చొరవ**

ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో, హైదరాబాద్‌లోని ఎమ్ఎన్‌జె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ ఛ రీజినల్ క్యాన్సర్ సెంటర్ లో నేషనల్ క్యాన్సర్ గ్రిడ్–జూఖఖ్రా ప్రోగ్రామ్ కింద డాక్టర్ ఆరతి అర్ధ మరియు వారి బృందం ఒక వినూత్న కార్య క్రమాన్ని చేపట్టారు. రోగులకు స్థానిక భాషలైన తెలుగు మరియు హిందీలలో ప్రత్యేక కౌన్సెలింగ్ మెటీరియల్ తయారు చేసి అవ గాహన కల్పించారు. అలాగే ఆసుపత్రిలోని అవుట్‌పేషెంట్ డిపార్ట్ మెంట్ లోనే నేరుగా అన్ని సైజుల డైలేటర్ కిట్లను ఉచితంగా అందు బాటులో ఉంచేలా ఒక క్రమబద్ధమైన వ్యవస్థను ఏర్పాటు చేశారు.

**100 శాతం అద్భుత ఫలితాలు:**

ఈ కొత్త విధానాన్ని అమలు చేసిన కొద్ది కాలంలోనే ఊహించని రీతిలో అద్భుతమైన ఫలితాలు వచ్చాయి. గతంలో 'సున్నా' శాతంగా ఉన్న డైలేటర్ థెరపీ లభ్యత, కేవలం కొన్ని నెలల్లోనే క్రమంగా పెరుగుతూ 100 శాతానికి చేరుకుంది. ఫాలో–అప్ కి వచ్చిన 263 మంది క్యాన్సర్ రోగులలో దాదాపు 86.3% (227 మంది) మహిళలు ఈ చికిత్సా విధానాన్ని విజయవంతంగా పొందారు. తక్కువ ఖర్చుతో కూడిన ఈ వ్యూహం రోగులలో మానసిక ధైర్యాన్ని, సంతోషాన్ని నింపిందని, క్యాన్సర్ నయమైన తర్వాత వారి సాధారణ జీవితానికి ఇది ఎంతో తోడ్పడిందని పరిశోధనలో తేలింది. వనరులు తక్కువగా ఉన్న ప్రభుత్వ వైద్య రంగంలో ఇలాంటి అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నాణ్యతా చొరవను విజయవంతంగా అమలు చేసి, అంతర్జాతీయ వేదికపై తెలుగు రాష్ట్రాల ప్రతిభను చాటిన డాక్టర్ ఆరతి అర్ధను పలువురు ప్రముఖులు, వైద్య నిపుణులు ప్రత్యేకంగా అభినందించారు.

## గీతాంజలి రెస్టారెంట్, సమ్మక్క సారక్క ఆగ్రోస్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

**భద్రాద్రి జిల్లా జూన్ 18 (వార్త వేకువ) :** భద్రాచలం పట్టణ కేంద్రంలోని మరియు, దుమ్ముగూడెం, మండలంలో,ని ప్రైవేట్ కార్యక్రమాలలో పాల్గొన్న, ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, గురువారం నాడు గీతాంజలి ఫ్యామిలీ రెస్టారెంట్,( పారంభోత్స వానికి, ముఖ్యఅతిథిగా, హాజరైన, భద్రాచలం, నియోజకవర్గ శాసనసభ్యులు, డాక్టర్ తెల్లం వెంకట్రావు, పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ ప్రధాన సెంటర్ నందు,నూతనంగా కట్టడ నిర్మాణం చేపట్టిన,ఆధునిక వసతులతో, ఏర్పాటు చేసిన, గీతాంజలి ఫ్యామిలీ రెస్టారెంట్,ను, రిబ్బన్,కట్,చేసి, ఘనంగా, ప్రారం భోత్సవం, చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రెస్టారెంట్ నిర్వాహకులు, గాని సిబ్బంది, రెస్టారెంట్ కి వస్తున్నటు వంటి ప్రజలు పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని, నాణ్యత కలిగిన, ఆహార పదార్థాలను వడ్డించి మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే కోరారు.అనంతరం, దుమ్ముగూడెం, మండలంలోని, చిన్న ఆర్లగూడెం గ్రామంలో సమ్మక్క సారక్క ఆగ్రోస్ ప్రారంభోత్సవ



కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,ఈ సందర్భంగా, ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం,చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ,ప్రారంభోత్సవం చేశారు. మరియు, సమ్మక్క సారక్క, ఆగ్రోస్,ను ప్రో, కొర్స అభిమన్యుడు,కొబ్బరికాయ కొట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్, తెల్లం, వెంకట్రావు, మాట్లాడుతూ, మండలంలోని



వ్యవసాయ, రైతులకు నాణ్యమైన విత్తనాలు గాని నాణ్యత కలిగిన ఎరువులను రైతులకు సరఫరా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో, భద్రాచలం పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ శంకర్రావు, గుప్తా, మండల నాయకులు, రత్న రామ కాంత్, అరికెళ్ల తిరుపతిరావు, పెద్దినేని శ్రీనివాస్, గాడి విజయ్,రాము యూత్ నాయకులు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన బాధ్యతలు చేపట్టిన సీఐ. ఎల్లయ్య,ను ఘనంగా శాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన ప్రెస్ యూనియన్ అశ్వాపురం సభ్యులు

**భద్రాద్రి జిల్లా జూన్ 18 (వార్త వేకువ) :** అశ్వాపురం పోలీస్ స్టేషన్, లో నూతన, బాధ్యతలు సీఐ,గా సిలువేరు ఎల్లయ్య బుధవారం స్వీకరించిన,నేపథ్యంలో, ఈ సందర్భంగా, ప్రెస్ యూనియన్ అశ్వాపురం,సభ్యులు ,గురువారం, సీఐ,ఎల్లయ్య,ను, మర్యాదపూర్వకంగా,కలిశారు,కలిసిన అనంతరం,సిఐ,ఎల్లయ్య, కు, పూల బొకే అందించి,ఘనంగా శాలువలతో,సత్కరించి,శు భాకాంక్షలు, తెలిపారు.అనంతరం,సీఐ.విలేకరులతో మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ,ఇస్తామని, తెలుపుతూ,ప్రజలకు నిత్యం అందుబాటులో, ఉంటూ ప్రజా,సమస్యలను,పరిష్కరించేందుకు,కృషి చేస్తానని పేర్కొన్నారు. అదేవిధంగా, మండలంలో యువత చెడు మార్గాల వైపు దృష్టి పెట్టకుండా, మంచి మార్గాలలో,నడవాలని, పిలుపునిచ్చారు. గంజాయి,డ్రగ్స్, మత్తు పదార్థాలు లాంటి, వాటికి,యువకులు,గాని, పెద్దలు,ఎవరైనా,సరే దూరంగా ఉండాలని కోరారు.అదేవిధంగా గ్రామాలలో ఉన్నటువంటి యువ క్రీడాకారులను వెలికి తీసి, క్రీడాలలో గానీ,చదువులలో బాగా రాణించే విధంగా, ప్రోత్సహిం చడానికి, పోలీస్ శాఖ ముందు టుందని సీఐ,ఎల్లయ్య, తెలిపారు .ఎవరైనా చట్టవ్యతిరేక కార్య కలాపాలకు పాల్పడితే,కఠిన చర్యలు తీసుకుంటామని,చెప్పారు. మండలంలోని, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మరియు, యువకులు గాని ప్రజలు, పోలీసు, శాఖ,కు, సహకరించాలని,కోరారు. ప్రజా భద్రత, ట్రాఫిక్ నియంత్రణ,నేరాల




నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడతామని సిఐ ఎల్లయ్య.విలేకర్ల సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్,యూనియన్ అశ్వాపురం, గౌరవ అధ్యక్షులు కూరపాటి చలపతిరావు, అధ్యక్షుడు, కల్లూరి నరసింహారావు, ప్రధాన కార్యదర్శి గడకారి రామకృష్ణ, ఉపాధ్యక్షుడు, షేక్ నయీమ్, గద్దల నాగేశ్వరరావు, కోశాధికారి, రామగిరి, ఏకాంబరం, ప్రచార కార్యదర్శి,జిల్లేపల్లి ప్రకాష్ చారి, సహాయ కార్యదర్శి కొల్లి. నాగేశ్వరరావు, క్లబ్ సభ్యులు గద్దల గౌతమ్, సున్నం నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ బీసీ భూములను ప్రభుత్వం తీసుకోవడం సమంజసం కాదు.

### అసైన్డ్ భూములను నిషేధిత జాబితా నుండి తొలగించాలి.

### భూములు తీసుకున్న బాధితుల కుటుంబాలకు నష్టపరిహారం పూర్తిస్థాయిలో చెల్లించాలి.

### ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బానోతు బద్రునాయక్.

**ఖమ్మం జూన్ 18 (వార్త వేకువ) :** జిల్లా కేంద్రం ఖమ్మంకు సమీపనాథపాలెం మండలంలో ఎస్సీ ఎస్టీ బీసీ భూములను ప్రభుత్వం కార్యాలయాల నిర్మాణం పేరుతో తీసుకోవడం ఏమాత్రం సమంజసం కాదని, అదేవిధంగా వీరి అసైన్డ్ భూములను ప్రభుత్వం వెంటనే నిషేధిత జాబితా నుండి తొలగించాలని, ఇదివరకే భూములను కోల్పోయిన బాధితులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ లంబాడి హక్కుల పోరాట సమితి ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ బద్రనాయక్ కోరారు. ఈ మేరకు ఆయన ఖమ్మం జిల్లా కలెక్టర్కు వినదు పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రఘునాథపాలెం మండలంలో



ఎప్పటి వరకు సుమారు 60 మంది ఎస్సీ, ఎస్టీ బీసీ వర్గాలకు చెందిన భూములలో ప్రభుత్వం వివిధ ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం పేరుతో లాక్కోవడం ఏమాత్రం సమంజసం, సమర్ధనీయం కాదన్నారు. సుమారు 450 ఏళ్లకు పైగా హక్కుభుక్తో లో అసైన్ భూములను తీసుకోవడం విచారకరమని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రారంభమైన ఈ భూములు తీసుకొని ప్రక్రియను పేదల ప్రభుత్వ అనే కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించడం అత్యంత శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. అదే సమయంలో ఈ వర్గాల భూములను నిషేధిత జాబితా నుండి వెంటనే తొలగించి గతంలో భూములు తీసుకున్న బాధిత వర్గాలకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆయా వర్గాల నుండి తీసుకున్న అసైన్డ్ భూముల విషయంలో పారదర్శకతకు సమగ్ర దర్యాప్తు చేయాలని, ఈ విషయంలో అనుసరించిన విధి విధానాల ప్రక్రియపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. నష్టపరిహారం విషయములో కూడా కేవలం న్యాయస్థానం ఆశ్రయించడం వల్ల కొందరికి నామమాత్రం పరిహారం అందిందని, మరికొందరికి ప్లాట్లు దక్కాయని చాలామందికి మాత్రం ఏదీ దక్కలేదని వారు పూర్తిగా అన్యాయానికి గురి అయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. స్టేటస్కో హైకోర్టు ఆర్డర్ ఉన్నప్పటికీ దానికి వ్యతిరేకంగా అధికారులు భూములను బలవంతంగా తీసుకోవడం జరిగిందని అన్నారు. కాబట్టి దీనిపై విచారణ విధివిధానాలపై దర్యాప్తు ఎలాంటి లబ్ధి చెయ్యని ఎస్సీ ఎస్టీ, బీసీ వర్గాలకు న్యాయం చేయాలని బద్రునాయక్ కోరారు. అదేవిధంగా భవిష్యత్తులో భూముల సేకరణకు ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీల నుండి కాకుండా మినహాయింపు ఇవ్వాలని సూచించారు.

## మహేశ్వరం నియోజకవర్గంలో ఎస్ఐఆర్ అవగాహన సదస్సు

### కేటీఆర్ కార్యక్రమ విజయానికి కార్యాచరణ రూపొందించిన బీఆర్ఎస్ నాయకత్వం

**మహేశ్వరం నియోజకవర్గం జూన్ 18(వార్త వేకువ) :** మహేశ్వరం నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ప్రకారంగా నిర్వహించనున్న అవగాహన సదస్సు కార్యక్రమానికి సంబంధించి ముఖ్య నాయకుల సమావేశం ఈరోజు ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో నిర్వహించబడింది.ఈ సమావేశంలో మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి గారు పాల్గొని ఈనెల 27వ తేదీన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు గారి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి చేపట్టాల్సిన కార్యాచరణపై ముఖ్య నాయకులకు దిశను నిర్దేశించారు.అలాగే ఎస్ఐఆర్ ప్రకారంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, బీఎల్‌ఏల కార్యచరణ, సభ నిర్వహణ, ప్రజల సమీకరణ, బాధ్యతల పంపిణీ మరియు సమన్వయంపై నాయకులకు



మార్గదర్శనం చేశారు. కార్యక్రమ వేదికగా సామయాది రెడ్డి గార్డెన్ వద్ద నిర్వహించనున్న సభ ఏర్పాట్లపై కూడా సమీక్షించి అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్లోళ్ల యువకిశోరం కౌశిక్ రెడ్డి గారు, మహేశ్వరం నియోజకవర్గం నలుమూలల నుంచి



తరలివచ్చిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు మరియు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వార్త వేకువ

శుక్రవారం 19 - 06 - 2026

# యోగ ద్వారా మానసిక ఒత్తిడి దూరం అవుతుంది

కర్నూలు నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి ప్రజల సహకారం అవసరం

కర్నూలు కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి

మానసిక , శారీరక ఆరోగ్యం యోగా ద్వారా సిద్ధిస్తుంది

పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత









**కర్నూలు** : ఒత్తిడిని తగ్గించుకొని మనసును ప్రశాంతంగా ఉంచుకోవడానికి యోగా చాలా ఉపయోగకారిగా పనిచేస్తుందని కావున అందరూ ప్రతి రోజు యోగా చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల ధిమాటిక్ యోగ కార్యక్రమంలో కార్మికులను ఉద్దేశించి పేర్కొన్నారు.గురువారం కర్నూలు ఎస్ ఏ పి క్యాంపు ఆవరణలో ధిమాటిక్ యోగాలో భాగంగా పారిశుద్ధ కార్మికుల యోగా కార్యక్రమంలో కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి , జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ , పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పారిశుద్ధ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ... ఒత్తిడిని తగ్గించుకొని మనసును ప్రశాంతంగా ఉంచుకోవడానికి , ఆరోగ్యంగా ఉండడానికి యోగా చాలా ఉపయోగకారిగా పనిచేస్తుందని కావున అందరూ ప్రతి రోజు యోగా చేయాలని అన్నారు. అందుకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యోగాను ప్రతి ఒక్కరు చేయాలన్న ఉద్దేశంతో కార్యక్రమాలు చేయిస్తున్నారని తెలిపారు.యోగ వలన రక్తపోటు , మధుమేహ వ్యాధి రావని ఉంటే కంట్రోల్ లోనే ఉంటాయని తెలిపారు. చిన్నపిల్లలు చేసిన అడ్వాన్స్ యోగ చాలా బాగుందని మెచ్చుకున్నారు. ఈ పిల్లలను ఈ విధంగా చేయడానికి ప్రోత్సహించిన తల్లిదండ్రులకు మరియు వారికి యోగ నేర్పించిన గురువులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విధంగా యోగా చేస్తూ ఉంటే ఈ పిల్లలు భవిష్యత్తులో ఎటువంటి అనారోగ్యాలకు గురి కారని కలెక్టర్ తెలియజేశారు. ఇప్పుడున్న పరిస్థితుల వలన ప్రతి ఒక్కరూ ఒత్తిడికి గురవుతూ ఉన్నారని , దీనివలన అనేక రుగ్మతలకు గురికావలసి వస్తున్నదని అందులో భాగంగా ఫర్టిలిటీ రేటు తగ్గిపోయిందని దీనిని సరి చేసుకోవటానికి ఫర్టిలిటీ సెంటర్స్ పెరిగాయని మన ముందు తరాల వారికి ఫర్టిలిటీ సెంటర్ల విషయం అసలు తెలియవు అని వారికి అవసరం రాలేదు అన్నారు. యోగా ద్వారా ఒత్తిడి ని దూరం చేసుకుని మనసు ప్రశాంతంగా ఉంచుకోవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. ప్రభుత్వం టూరిజం ప్రదేశాలలో మరియు ప్రముఖ ఆలయాలలో యోగ కార్యక్రమాలు నిర్వహించే విధంగా ఆదేశాలు ఇచ్చినందున కర్నూలు ఓర్వకల్లు రాక్ గార్డెన్స్ , కొండారెడ్డి బురుజులలో యోగా కార్యక్రమాలు జరిపామని , ఆలయాలలో కూడా జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. ఈ విధంగా చేయడం వలన అందరికీ యోగ యొక్క ప్రాముఖ్యత తెలిసి యోగ చేయడానికి ముందుకు వస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ రోజు ఇక్కడ కు పెద్ద ఎత్తున యోగాలో పాల్గొనడానికి వచ్చిన పారిశుద్ధ కార్మికులందరికీ మరియు కర్నూలు నగరాన్ని శుభ్రం చేస్తున్న మీ అందరికీ కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను అన్నారు. మీరు చేస్తున్న పని అందరికీ అవసరమైన చాలా మంచి పని అని కొనియాడారు. ప్రమాదకర పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే చర్యలు పారిశుద్ధ కార్మికులు చేస్తూ ఉంటారు.మీకు వ్యాధులు సోకకుండా మీకు అందజేసే గ్లౌజులు , బట్టలు వేసుకుని మీ విధులు నిర్వర్తించాలని , మీరందరూ యోగా చేస్తూ మీ ఆరోగ్యాలను పరిరక్షించుకోవాలని కోరారు. ప్రజలు కూడా భాధ్యత గా వ్యవహారిస్తూ ప్రభుత్వానికి సహకరించి చెత్తను ఎక్కడ అంటే అక్కడ పడవ వేయకుండా నగరం పరిశుభ్రంగా ఉండేవిధంగా సహకరించాలని కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ మరియు జిల్లా కలెక్టర్ కోరారు. జిల్లా నుండి విజయవాడకు యోగాలో పోటీలో పాల్గొనడానికి మన జిల్లా వాళ్లు వెళ్లడం జరిగింది వారు అక్కడ యోగాలో మంచి ప్రావీణ్యం ప్రదర్శించి మెడల్స్ సాధిస్తారని ఆశిస్తున్నాను అని కలెక్టర్ తెలిపారు.ఈ యోగ సమావేశాన్ని ఉద్దేశించి పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత మాట్లాడుతూ... ఆరోగ్యమే మహాభాగ్యం అని , శారీరకంగా మానసికంగా ధృడంగా ఉండటానికి , అన్ని సమస్యలను ఎదుర్కొనడానికి యోగ ఉపయోగపడుతుందని తెలిపారు. పారిశుద్ధ కార్మికులకు కూడా మానసిక సమస్యలు ఉంటాయని వాటిని యోగ ద్వారా నియంత్రించుకోవచ్చు అని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ఒక గంట యోగ చేయాలని శాసనసభ్యులు తెలియజేశారు.కొంతమంది ప్రజలు తమ ఇల్లు మాత్రమే పరిశుభ్రంగా ఉంటే చాలు అనుకుంటారని అది సరైనది కాదని వారి ఇంటితోపాటు పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలతో వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేసి అన్ని ప్రదేశాలలో అన్ని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే చర్యలు తీసుకుంటున్నారని కావున ప్రజలు ఈ కార్యక్రమాలలో పాలుపంచుకొని ప్రభుత్వం కు సహకరించాలని కోరారు.ఈ యోగ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ , పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత , మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు , రీజనల్ టూరిజం అధికారి లక్ష్మీనారాయణ , మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రఘు , సెట్కూర్ సి ఈ ఓ వేణుగోపాల్, ఎస్ ఏ పి క్యాంపు డి ఎస్ పి మహబూబ్ బాషా , ఆయుష్ జిల్లా యోగా నోడల్ అధికారి డాక్టర్ అమర్నాథ్ ,ఆయుష్ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రసాద్ , యోగ రాష్ట్ర సెక్రటరీ అవినాష్ మొదలగువారు పాల్గొన్నారు.

# గౌనిపల్లి హైస్కూల్లో ఘనంగా 1979-80 పదవ తరగతి పూర్వ విద్యార్థులు సమ్మేళనం



**కర్నూలు** : మండలంలోని గౌనిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గురువారం 1979- 80 పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో శ్రీ సరస్వతి దేవి పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సమావే శం నిర్వహించారు.ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళన సమావేశ అధ్యక్షత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.విజయమ్మ గారు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి అప్పటి ప్రధానో ఉపాధ్యాయుడు రిటైర్డ్ మండలాలు విద్యాధికారి జయ చంద్రారెడ్డిగారు హాజర య్యారు. ఈ పూర్వ విద్యార్థుల సమావేశానికి ముఖ్య అతిథులుగా అల్లాపల్లి సింగల్ విండో ప్రెసిడెంట్ బి , శివారెడ్డిగారు, గౌనిపల్లి వాస్తవ్య లు రిటైర్డ్ టీచర్ జీ.వి . ఆదినారాయణగారు ముఖ్య అతిథులకు హాజరయ్యారు. ఈ పూర్వ విద్యార్థుల సమావేశంలో మాట్లాడుతూ తల్లిదండ్రులు గౌరవించాలి ఉపాధ్యాయులు పూజించాలి రిటైర్డ్ మండల విద్యాధికారి జయ చంద్ర రెడ్డి గారు తెలియజేశారు. ఆనాటి పాఠశాల గడిపిన ఉపాధ్యాయులతో సహా విద్యార్థులతో నెమరు వేసుకున్నారు. అనంతరం అప్పటి ప్రధానోపాధ్యాయుడు జయచంద్ర రెడ్డి గారిని సెలవు కప్పి ,పూలమాలవేసి ఘనంగా సత్కరించారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు పి. విజయమ్మ గారిని, అల్లాపల్లి సింగల్ విండో ప్రెసిడెంట్ బి.శివారెడ్డి గారిని, రిటైర్డ్ టీచర్ జీవి ఆదినారాయణ గారిని,పాఠశాల పిడి జనార్దన్ గారిని, పాఠశాల కి పలువురు దాతలు నుంచి అందిస్తున్న సేవా కార్యక్రమాలను అభినందిస్తూఆదర్శ పూర్వ విద్యార్థి యువసేవకులు మల్లెల రమేష్ గారిని శాలువ కప్పి, పూలమాల వేసి ఘనంగా సత్కరించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో పాఠశాలకు సౌండ్ సిస్టం అందజేసిన అప్పటి పూర్వ విద్యార్థులు దాతలును సెలవా ,కప్పి పూలమాలవేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో 1979-80 పదవ తరగతి పూర్వ విద్యార్థులు, విద్యార్థులు, గ్రామస్తులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్ల కూటమి ప్రభుత్వ విజయోత్సవ బైక్ ర్యాలీ

ఎమ్మిగనూరులో కూటమి ప్రభుత్వ రెండేళ్ల సందర్భంగా

నిర్వహించిన భారీ మోటార్ బైక్ ర్యాలీ.

విజయోత్సవ సభలో పాల్గొన్న

ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి



**కర్నూలు** : రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎమ్మిగనూరు పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో విజయోత్సవ సభ ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలతో భారీ మోటార్ బైక్ ర్యాలీ నిర్వహించారు. అన్నమయ్య సర్కిల్, శివ సర్కిల్, సోమప్ప సర్కిల్, శ్రీనివాస టాకీస్ సర్కిల్, మార్కెట్ యార్డ్ సర్కిల్, ఓం శాంతి సర్కిల్, స్టేట్ బ్యాంక్ సర్కిల్ మీదుగా కుర్నీ కళ్యాణ మండపం వరకు భారీ ఎత్తున ర్యాలీ సాగింది.అనంతరం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి గుడిసె కృష్ణమ్మ , ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిశీలకులు ముని శేఖర్ రెడ్డి , పట్టణ బూత్ పరిశీలకులు పోతురాజు రవికుమార్ , బీజేపీ నియోజకవర్గ కో-కన్వీనర్ తొగట నరసింహులు జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీమతి రేఖా గౌడ్ గార్లతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి మూడు పార్టీల జెండాలను ఆవిష్కరించి, స్వర్గీయ నందమూరి తారకరా మారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేసి మా తెలుగు తల్లి ప్రార్థనా గీతంతో సభను ప్రారంభించారు.ఈ సందర్భంగా గురజాలకు చెందిన ఎస్సీ నాయకులు పెద్ద కిషన్ మృతికి సంతాపం తెలుపుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గుడిసె కృష్ణమ్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయాంలో ప్రజలు సుఖసంతోషాలతో జీవిస్తున్నారని, తెలుగుదేశం పార్టీ అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యత కల్పిస్తోందని పేర్కొన్నారు.జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ స్వర్గీయ బి.వి. మోహన్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తూ ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నారని కొనియాడారు.బీజేపీ నియోజకవర్గ కో-కన్వీనర్ తొగట నరసింహులు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో మహిళా సాధికారతకు పెద్దపీట వేయబడిందని, జన్ ధన్ పథకం ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించారని అన్నారు.జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీమతి రేఖా గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, గ్రామీణ ప్రగతిలో కూటమి ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. విజయోత్సవ సభను ఉద్దేశించి ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అగైన్ అగైన్ ఎన్డీఏ, నో అగైన్ వైసీపీ అంటూ ప్రజల తీర్పుతో ఏర్పడిన కూటమి ప్రభుత్వం రెండేళ్లలో సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో కొత్త చరిత్ర సృష్టించిందన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలుతో పాటు తల్లికి వందనం, స్త్రీ శక్తి, దివ్యాంగ శక్తి, దీపం-2, అన్నా క్యాంటీన్లు, అన్నదాత సుఖీభవ, ఎన్టీఆర్ భరోసా, ఆటో డ్రైవర్ల సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా అమలవుతున్నాయని తెలిపారు. చేనేత కార్మికులకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, డీఎస్సీ ద్వారా భారీ స్థాయిలో ఉద్యోగ నియామకాలు చేపట్టామని పేర్కొన్నారు. గాజులదిన్నె ప్రాజెక్టు ద్వారా తాగునీరు, సాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి సత్తా చాటాలని పిలుపునిచ్చారు.అనంతరం ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై బీఎల్ఎలు, బీఎల్ఓలతో సమన్వయం చేసుకుంటూ మై టిడిపి యాప్ ద్వారా ప్రతి ఓటరును ధృవీకరించి ఎన్యూమరేషన్ ఫారాలను అప్‌లోడ్ చేయాలని సూచించారు. అనంతరం కార్యకర్తలతో భోజన విందులో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ , జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ జిల్లా కమిటీ సభ్యులు, బీజేపీ కో-కన్వీనర్ తొగట నరసింహులు, జనసేన ఇన్‌చార్జి శ్రీమతి రేఖా గౌడ్, నియోజకవర్గ పరిశీలకులు మునిశేఖర్ రెడ్డి ఎమ్మిగనూరు పట్టణ బూత్ పరిశీలకులు పోతురాజు రవికుమార్ రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్ కామర్తి మిన్నప్ప, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురువ మల్లయ్య, మండల, పట్టణ అధ్యక్షులు, క్లస్టర్లు, యూనిట్, బూత్ కన్వీనర్లు, వ్యవసాయ సహకార సంఘ అధ్యక్షులతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేశంలో అభివృద్ధి, సంక్షేమం బిజెపి ప్రభుత్వంలో పరుగులు పెడుతోంది



**కర్నూలు** : కర్నూల్ నగరం నరసింహారెడ్డి నగర్ లో బిజెపి నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014 సంవత్సరం నుండి దేశానికి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత వికసిత్ భారత్ గా అభివృద్ధి చెందుతుందన్నారు. 2014 కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అన్ని రంగాల ప్రజలను నిర్లక్ష్యం చేసిందన్నారు. అభివృద్ధి సంక్షేమం గురించి కాంగ్రెస్ ప్రభుత్వం అసలు పట్టించుకోలేదని ఆయన ధ్వజమెత్తారు. జలజీవన్ మిషన్ కింద 16 వేల కోట్ల నీటి కుళాయిలు కనెక్షన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఎస్సీ ఎస్టీల ను పారిశ్రామికవేత్తలు గా తీర్చిదిద్దిన ఘనత బిజెపి కే దక్కుతుందన్నారు. వైసిపి ప్రభుత్వ పాలనలో అరాచకాలు జరిగాయని పేకాట క్లబ్ లకు అనుమతులు ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో వాటిని రద్దుచేసి డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి టీచర్ పోస్టులు భర్తీ చేసిన ఘనత కూటమీ ప్రభుత్వం కే దక్కుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు నిధులు ఇచ్చి వారి అభివృద్ధి సంక్షేమ సంక్షేమానికి కృషి చేశామన్నారు. పోలవరం ప్రాజెక్టుకు 17వేల కోట్ల నిధులు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందన్నారు దేశంలో 11 క్యారీడర్లు ఉంటే వాటిలో మూడు క్యారీడర్లు ఆంధ్రప్రదేశ్ లోనే ఉన్నాయన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణం అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం 15 వేల కోట్లు మంజూరు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సునీల్ కుమార్ రెడ్డి, నగరూర్ రాఘవేంద్ర, మురళి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ బస్సులను ఆర్టీసీయే నిర్వహించాలి

సీఐటీయూ, ఎస్‌డబ్ల్యూఎఫ్ డిమాండ్



**కర్నూలు** : ప్రభుత్వ సహకారంతో కొనుగోలు చేస్తున్న విద్యుత్ బస్సులను ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఏపీఎస్ఆర్టీసీయే నేరుగా నిర్వహించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.డి. అంజిబాబు, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు అజీమ్ ఖాన్ డిమాండ్ చేశారు.విద్యుత్ బస్సుల నిర్వహణ బాధ్యతను ఏపీఎస్ఆర్టీసీకి అప్పగించాలని కోరుతూ ఈ నెల 20న అనంతపురంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సదస్సులో ఆర్టీసీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ప్రస్తుతం విద్యుత్ బస్సులను ప్రైవేటు సంస్థల ద్వారా నడుపుతూ, ఆర్టీసీకి చెందిన విలువైన స్థలాలను ప్రైవేటు సంస్థలకు అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని వారు ఆరోపించారు. ఇటువంటి చర్యలను ప్రభుత్వం విరమించుకో వాలని కోరారు.గత 15 సంవత్సరాలుగా ఆర్టీసీలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడం లేదని, ప్రస్తుతం ఉన్న సుమారు 10 వేల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే 12వ పీఆర్సీ కమిషన్‌ను ఏర్పాటు చేసి వెంటనే ఐఆర్ ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలని కోరారు.రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను తక్షణమే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ నెల 23, 24 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా జేఏసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆందోళనల అనంతరం జేఏసీ సమావేశమై భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఆదోని పట్టణ సీఐటీయూ నాయకులు లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

# కృప వృద్ధాశ్రమంలో ఘనంగా జన్మదిన వేడుకలు

అల్పాహారం పంపిణీ చేసిన రవికుమార్




**కర్నూలు** : కర్నూలులోని కృప వృద్ధాశ్రమంలో రవికుమార్ శరగొండ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు అత్యంత నిరాడంబరంగా మరియు అర్థవంతంగా జరిగాయి.హనీ ఫౌండేషన్ తరపున చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా, రవికుమార్ శరగొండ ఆశ్రమ నివాసులకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. అనాథలు మరియు వృద్ధుల మధ్య తన పుట్టినరోజును జరుపుకోవడం చాలా ఆనందాన్ని ఇచ్చిందని రవికుమార్ పేర్కొన్నారు. సమాజంలో ఇటువంటి సేవా కార్యక్రమాల ద్వారా తోటివారికి సహాయపడటమే నిజమైన పుట్టినరోజు వేడుక అని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా చిత్రాలలో చూడవచ్చు, హనీ ఫౌండేషన్ ప్రతినిధులు ఆశ్రమ వాసులకు నిత్యావసరాలను మరియు అల్పాహారాన్ని అందజేస్తూ వారితో కలిసి సమయాన్ని గడిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు, హనీ ఫౌండేషన్ సభ్యులు మరియు పలువురు పాల్గొన్నారు.

# ప్రతిభ చాటి పతకాలు కైవసం చేసుకోండి



**కర్నూలు** : క్రీడాకారులు తమలో దాగి ఉన్న ప్రతిభను చాటి పతకాలే లక్ష్యంగా క్రీడారంగంలో రాణించాలని సీనియర్ అథ్లెటిక్స్ క్రీడాకారుడు,సిఐ నాగ శేఖర్ అన్నారు.గురువారం జిల్లా ఒలంపిక్ సంఘం ఆధ్వర్యంలో కర్నూలు ఔట్ డోర్ స్టేడియం నందు మాడ్రన్ పెంటాతలన్, అథ్లెటిక్స్ అంతర్ పాఠశాలల క్రీడా పోటీలను ఆయన జిల్లా ఒలంపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి అవినాష్ శెట్టి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ 2036లో ఇండియన్ ఒలంపిక్ సంఘం ఆధ్వర్యంలో భారతదేశంలో ఒలంపిక్స్ నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి అని అన్నారు.అందులో భాగంగా ఈనెల 23న కర్నూలు నగరంలో జరిగే ఒలంపిక్ రన్ లో క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.అనంతరం ఒలంపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి అవినాష్ శెట్టి మాట్లాడుతూ ఇండియన్ ఒలంపిక్స్ సంఘం అధ్యక్షురాలు పి.టి ఉష ఆదేశాల మేరకు ఒలంపిక్ డే రన్ సందర్భంగా క్రీడాకారులు జిల్లాలో మొక్కలను నాటి, వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ అథ్లెటిక్ శిక్షకుడు కాశీ రావు, సీనియర్ క్రీడాకారుడు శివ, వ్యాయామ ఉపాధ్యాయులు,వివిధ పాఠశాలల నుంచి 100 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ అర్జీదారులకు కలెక్టర్ ఫోన్



**కర్నూలు** : పిజిఆర్ఎస్ కు సంబంధించి రాష్ట్ర విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ కార్యాలయం నుండి వచ్చిన అర్జీలను పరిశీలించి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి అర్జీదారులతో ఫోన్ లో మాట్లాడి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.గురువారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ నుండి అర్జీదారులకు కలెక్టర్ ఫోన్ చేసి మాట్లాడారు. ఇందులో భాగంగా రెవెన్యూ శాఖకు సంబంధించి తుగ్గలి మండలం సి. శ్రీనివాసులు, మంత్రాలయం మండలం విజయ లక్ష్మి తో వారి సమస్యల గురించి విచారించి, అనంతరం సంబంధిత తహసిల్దార్లతో మాట్లాడి వెంటనే సమస్యలను పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ప్రతి వారం స్వయంగా అర్జీదారులతో మాట్లాడి అర్జీలను పరిష్కరించడం ద్వారా అర్జీదారులు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.సమావేశంలో పిజిఆర్ఎస్ నోడల్ అధికారి మరియు జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి దీప్తి పాల్గొన్నారు.

# క్యాన్సర్ రోగులకు వరం కర్నూలులో 'కామినేని జెమ్ కేర్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్' ప్రారంభం



**కర్నూలు** : కర్నూలులో 'కామినేని జెమ్ కేర్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్' ప్రారంభమైనట్లు సంస్థ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస కుమార్ రావిపాటి మరియు సీఈఓ డాక్టర్ ఎస్.వి.చంద్రశేఖర్ ప్రకటించారు. డాక్టర్ శ్రీనివాస కుమార్ రావిపాటి మీడియా సమావేశంలో మాట్లాడుతూ హైదరాబాద్, బెంగళూరు వెళ్లే అవసరం లేకుండా అంతర్జాతీయ స్థాయి క్యాన్సర్ చికిత్సను ఇకపై కర్నూలులోనే అందిస్తున్నామన్నారు. ?4ఐ ట్రూబీమ్ రేడియేషన్ థెరపీ అత్యాధునిక సాంకేతికతతో ఆరోగ్యకరమైన కణాలకు నష్టం జరగకుండా, కేవలం క్యాన్సర్ కణాలను మాత్రమే కచ్చితత్వంతో నిర్మూలించే సదుపాయం అందుబాటులోకి వచ్చిందని, దీనివల్ల సైడ్ ఎఫెక్ట్స్ తగ్గి, రోగులు త్వరగా కోలుకుంటారని నిపుణులైన మెడికల్ ఆంకాలజిస్టులు, రేడియేషన్ నిపుణులు, సర్జన్ల బృందం ఇక్కడ సేవలను అందిస్తుందని, క్యాన్సర్‌పై అవగాహన పెంచుకోవడం, ప్రాథమిక దశలోనే వ్యాధిని గుర్తించడం మరియు జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు.

# సకల సౌకర్యాలతో ప్రైవేటుకు దీటుగా

**అందరి దృష్టినీ ఆకర్షిస్తోన్న 'ఆరుట్ల పాఠశాల'**

**సకల సౌకర్యాలతో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా**

**తయారైన ఆరుట్ల ప్రభుత్వ పాఠశాల**

**పైలట్ ప్రాజెక్టుగా ఎంచుకొని పాఠశాలకు ఆధునిక హంగులు దిద్దిన ప్రభుత్వం**

**పాఠశాలలో పిల్లలను చేర్పించడానికి ఆసక్తి చూపిస్తున్న తల్లిదండ్రులు**

**తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఆరుట్ల**



రంగారెడ్డి జిల్లాలోని ఆరుట్లలో సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రులను ఆకర్షిస్తోంది. విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా పాఠశాల పని చేస్తుండటంతో తమ పిల్లలను అక్కడ చేర్పించడానికి ఆసక్తి చూపిస్తున్నారు. సకల సౌకర్యాలతో ప్రైవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల తమ ప్రాంతంలో రావడంపై విద్యార్థుల ఆనందానికి అవధి లేకుండా పోయింది.ఒకప్పుడు ఆరుట్ల అంటే ఆరుట్ల కమలాదేవి, ఆరుట్ల రామచంద్రారెడ్డిల సాయుధ పోరాటాలు గుర్తుకు వచ్చేవి. కానీ ఇప్పుడు సకల సౌకర్యాలతో ఏర్పాటైన ఆరుట్ల పాఠశాల అదే స్థాయిలో పేరు ప్రఖ్యాతి గడిస్తోంది. గతంలోనే ఆరుట్ల పాఠశాలలో ప్రైమరీ స్కూల్ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒకే ప్రాంగణంలో ఉండటంతో ప్రభుత్వం ఆ పాఠశాలను పైలట్ ప్రాజెక్టుగా ఎంచుకొని ఆధునిక హంగులతో తీర్చిదిద్దింది. ప్రీ ప్రైమరీ స్కూల్‌ను నిర్మించారు. విద్యార్థులకు సకల సౌకర్యాలు ఉంటేనే విద్యార్థుల చదువు సజావుగా సాగుతుందని ఆ మేరకు ప్రభుత్వం ఏర్పాట్లను చేసింది. ఆరుట్లలో ఏర్పాటు చేసిన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు.పాఠశాలలో అన్ని సౌకర్యాలు ఉండటంతో విద్యార్థులకు అన్ని విధాలుగా సహకరిస్తూ బోధిస్తున్నామని ఉపాధ్యాయులు చెబుతున్నారు. గతేడాది పదో తరగతి పరీక్షల్లో 93 శాతం ఉత్తీర్ణత సాధించడంతో ఈసారి 1,840 మంది కొత్త విద్యార్థులు అడ్మిషన్ తీసుకున్నట్లు తెలిపారు. విద్యార్థులందరికీ మెరుగైన విద్యాబోధనతో పాటు పౌష్టికాహారం, రవాణా సౌకర్యం కల్పిస్తుండటంతో పాఠశాలకు డిమాండ్ పెరిగిందని చెబుతున్నారు. పదో తరగతిలో 596 మార్కులు సాధించేలా విద్యార్థులను తయారు చేయడం తమ లక్ష్యమని హెడ్ ఆఫ్ ది స్కూల్ గిరిదర్ గౌడ్ అన్నారు."తెలంగాణ పబ్లిక్ స్కూల్ అనే కాన్సెప్ట్ కింద ఒక సంవత్సరం క్రితం ప్రాథమిక పాఠశాల, మోడల్ స్కూల్, హై స్కూల్ ఈ మూడు కలిపి అభివృద్ధి చేయడం ప్రారంభించారు. 630 మంది విద్యార్థులతో స్టార్ట్ అయిన ఈ స్కూల్, ఈరోజు 1840కి చేరుకుంది. పాఠశాలలో అన్ని వసతులు ఉండటంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ఇక్కడ చేర్పించేందుకు ఆసక్తి చూపుతున్నారు. దాదాపు 3 వేల మందికి పైగా డిమాండ్ వచ్చింది. కానీ అంతమందిని చేర్చుకోలేం కదా".పాఠశాలలో కేవలం తరగతుల బోధనే కాకుండా విద్యార్థుల సమగ్రాభివృద్ధికి ఆటలు, కళారూపాల్లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ఆటల్లో జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనేలా సిద్ధం చేస్తున్నామని గిరిధర్ గౌడ్ తెలిపారు. రన్నింగ్, కబడ్డీ, కోకో, ఫుట్‌బాల్, బాస్కెట్ బాల్ వంటి అన్ని ఆటల్లోనూ సుశిక్షితులుగా మారుస్తున్నారని విద్యార్థులు అంటున్నారు."ఫస్ట్ నుంచి ఇంటర్ వరకు ఇక్కడే చదివాను. నేను స్టేట్ లెవెల్‌లో బాస్కెట్ బాల్ ఆడాను. ఇండియా తరఫున ఆడాలని కోరుకుంటున్నాను. అందుకోసం నా వంతు నేను కృషి చేస్తాను.విద్యార్థులకు కేవలం పాఠ్య పుస్తకాలలోనివే కాకుండా పోటీ పరీక్షలకు ఉపయోగపడేలా బోధిస్తున్నారని విద్యార్థులు, తల్లిదండ్రులు అంటున్నారు. ప్రైమరీ తరగతుల నుంచే సామాజిక బాధ్యత అవగాహన నేర్పే విధంగా పనిచేస్తున్నట్లు వివరించారు. ఇటువంటి పాఠశాలలో తమ పిల్లలకు చోటు దక్కడంపై తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్‌లో రాష్ట్రమంతటా ఆధునిక హంగులతో మంచి విద్యాబోధన జరిగే ప్రభుత్వ బడులు బలోపేతం చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.ఇక్కడ అన్ని సౌకర్యాలు ఉన్నాయి. గత సంవత్సరం ఇద్దరు పిల్లలను చేర్పించాను. ఇప్పుడు మా పాప చదువులో చాలా మెరుగయ్యింది. ఇంత మంచి వసతులు కల్పించటం, అలాగే ఇక్కడ భోజన సౌకర్యం కూడా కల్పించడంతో చాలా సంతోషంగా ఉంది. రవాణా సౌకర్యం కూడా ఏర్పాటు చేయడం నిజంగా గొప్ప విషయం.

# తిరుమలలో పార్కింగ్ కష్టాలకు చెక్

**మల్టీ లెవెల్ పార్కింగ్‌కు టీటీడీ ప్రణాళిక**

**తిరుమలలో మల్టీలెవెల్ పార్కింగ్ నిర్మించే అంశాన్ని పరిశీలిస్తున్న టీటీడీ**

**కొండపై పార్కింగ్ కష్టాలకు చెక్ చెప్పడమే లక్ష్యం**

**ట్రాఫిక్ నియంత్రణపైనా ప్రత్యేక దృష్టి**

**ధర్మపథం బస్సులను పెంచేందుకు టీటీడీ ప్రణాళిక**



ఏడుకొండలవాడి దర్శనార్థం తిరుమలకు పోటెత్తుతున్న భక్తుల వాహనాలతో తిరుమల పుణ్యక్షేత్రం ట్రాఫిక్ రద్దీ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణపై అధికారులు దృష్టి సారిస్తున్నారు. కొండపై సుమారు 7 వేల వరకు వాహనాలకే పార్కింగ్ సదుపాయం ఉండగా ప్రస్తుతం రోజుకు వెయ్యి వరకు ద్విచక్ర వాహనాలు, ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాలు కలిపి 12 నుంచి 16 వేల వరకు తిరుమలకు చేరుకుంటున్నాయి. రద్దీ వేళల్లో వసతి గదుల కేటాయింపు కేంద్రాలైన సీఆర్వో, శ్రీపద్మావతి విచారణ కేంద్రం, ఎంబీసీ విచారణ కేంద్రం వద్ద పార్కింగ్ సరిపోవట్లేదు.మరోవైపు ఎస్వీ మ్యూజియం, తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రం, ప్రధాన కల్యాణకట్ట, అదనపు ఈవో కార్యాలయం, వైకుంఠం క్యూ కాంప్లెక్స్-1 వద్ద పార్కింగ్ లేకపోవడంతో రోడ్ల పైనే వాహనాలు నిలుపుతున్నారు. లేపాక్షి కూడలి నుంచి ఎస్ఎంసీ ఏరియా, అదనపు ఈవో కార్యాలయం, ఎంబీసీ, నారాయణగిరి, మ్యూజియం, మేదరమిట్ట, వరాహస్వామి, నందకం, రామ్‌బగీచా వరకు వావానాలు నిండిపోతున్నాయి. దీంతో భక్తులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. బాలాజీ, రామ్‌బగీచా బస్టాండ్లకు వచ్చే బస్సులతో పై ప్రాంతాలు మరింత రద్దీగా మారుతున్నాయి.గతంలో తిరుమలలో 2 మల్టీలెవల్ పార్కింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అందులో ఒకటైన పీఏసీ-5 ప్రాంతాన్ని యాత్రికుల వసతి సముదాయంగా మార్చివేశారు. దీంతో ముళ్లగుంతలో మల్టీలెవల్ పార్కింగ్ ఏర్పాటుకు గల సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని టీటీడీ ఉన్నతాధికారులు నిర్ణయించినట్లు సమాచారం.ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, ఆలయానికి, సీఆర్వోకు చేరుకొనేందుకు సులభంగా ఉండటం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈ స్థలం ఎంపిక చేసినట్లు తెలిసింది. దీనిపై పూర్తి స్థాయి పరిశీలన జరిపి అక్కడ దాదాపు 3 వేల వాహనాలకు చోటు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. మరోవైపు రింగురోడ్డులోని బాలాజీనగర్‌కు సమీపంలో ఎలక్ట్రిక్ బస్‌స్టేషన్‌ను ఆర్టీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నారు. ఈ పనులు పూర్తి చేసి ఎలక్ట్రిక్ వాహనాలను మాత్రమే తిరుమలకు నడపాలని ఆర్టీసీ భావిస్తోంది.ప్రస్తుతం తిరుమలలో 13 ఎలక్ట్రిక్ బస్సులు సేవలు అందిస్తున్నాయి. వాటితో రోజుకు 325 ట్రిప్పులు నడుపుతున్నారు. వీటికి అదనంగా మరో 4 బస్సులు త్వరలో అందుబాటులోకి రానున్నాయి. ఈ మేరకు దాతలు టీటీడీ రవాణా శాఖను సంప్రదిస్తూ లేఖలు పంపుతున్నారు. త్వరలోనే వాటిని పరిశీలించి విరాళంగా అందించే వెసులుబాటు కల్పించనున్నట్లు టీటీడీ రవాణా ఇన్‌ఛార్జి జీఎం లక్ష్మీప్రసన్న తెలిపారు. ప్రస్తుతం ఉన్న ధర్మపథం బస్సులను 25కు పెంచేందుకు టీటీడీ ప్రణాళికలను సిద్ధం చేస్తోంది.

# రుణం మంజూరులో జాప్యం

**ప్రభుత్వంపై రోజుకు రూ.2.5 కోట్ల వడ్డీ భారం**

**తెలంగాణ ప్రభుత్వంపై పెరుగుతున్న వడ్డీ భారం**

**హైదరాబాద్ మెట్రోకు రుణం మంజూరులో జాప్యం**

**ప్రభుత్వంపై రోజుకు సరాసరిన రూ.రెండున్నర కోట్ల భారం**

**కేంద్రమంత్రిని కలిసినా దక్కని ఫలితం**



హైదరాబాద్ మెట్రో రైలు మొదటి దశను స్వాధీనం చేసుకునేందుకు మంజూరైన రూ.13,527 కోట్ల రుణ ఒప్పందం అమల్లో జాప్యం తెలంగాణ ప్రభుత్వానికి గుదిబండగా మారే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఒప్పందం కుదిరి ఇరవై రోజులు దాటినా ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్ఎఫ్‌సీ) సదరు సొమ్ము విడుదల చేయడం లేదు. ఆలస్యానికి సాంకేతిక అంశాలు కారణమా, రాష్ట్ర ప్రభుత్వం ఆరోపించినట్లుగా రాజకీయ కోణమా అనేది పక్కనపెడితే రుణం మంజూరులో జాప్యంతో తెలంగాణ ప్రభుత్వంపై రోజుకు సరాసరిన రూ.రెండున్నర కోట్ల భారం పడుతోంది.మెట్రో రైలు మొదటి దశను ఎల్అండ్‌టీ నుంచి స్వాధీనం చేసుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏప్రిల్ 29న ఒప్పందం చేసుకున్న విషయం తెలిసిందే. రూ.1,461 కోట్ల ఈక్విటీ చెల్లించి 100 శాతం షేర్లను కొనుగోలు చేసింది. అప్పటివరకు హైదరాబాద్ మెట్రోపై ఉన్న రూ.13,538 కోట్ల అప్పును రాష్ట్ర ప్రభుత్వం పేరు మీదకు బదలాయించుకునేలా ఒప్పందం కుదిరింది. అయితే గతంలో మెట్రో నిర్మాణం కోసం సంస్థ తీసుకున్న అప్పుల తాలూకు వడ్డీ రేట్లు అధికంగా ఉండటంతో రుణాలను రీషెడ్యూల్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.కాగా అంతమొత్తం రుణంగా ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఐఆర్ఎఫ్‌సీ ముందుకువచ్చింది. ఈ మేరకు హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ (హెచ్ఎంఆర్ఎల్), ఎల్ అండ్ టీ మెట్రోరైలు (హైదరాబాద్) లిమిటెడ్, ఐఆర్ఎఫ్‌సీ మధ్య గత నెల 25న దిల్లీలో త్రైపాక్షిక ఒప్పందం కుదిరింది. గత నెలాఖరు నాటికి రుణం మంజూరు అయితే జూన్ 1 నుంచి మెట్రో మొదటి దశ ప్రభుత్వం యాజమాన్యంలోకి రావడంతో పాటు వడ్డీ భారం తగ్గుతుందని తెలంగాణ ప్రభుత్వం అంచనా వేసింది.మెట్రో స్వాధీన ఒప్పందం కుదిరిన ఏప్రిల్ 29 నుంచే అప్పులపై వడ్డీ భారాన్ని తెలంగాణ ప్రభుత్వం భరిస్తోంది. ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్ఎఫ్‌సీ)తో ఒప్పందం, రుణ మంజూరు ప్రక్రియ 30 రోజుల్లో పూర్తవుతుందని, వడ్డీ భారం దాదాపు రూ.80 కోట్ల వరకు భరించాల్సి వస్తుందని తెలంగాణ ప్రభుత్వం లెక్కలు వేసింది. ఒప్పందం కుదిరి ఇరవై రోజులు దాటినా ఐఆర్ఎఫ్‌సీ నుంచి రుణం మంజూరు కాకపోవడంతో తెలంగాణ ప్రభుత్వంపై వడ్డీ భారం రోజురోజుకు పెరుగుతోంది. వడ్డీ ఇప్పటికే రూ.130 కోట్లు దాటింది.రుణం మంజూరు విషయంలో ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ విధించిన అన్ని షరతులకు తెలంగాణ ప్రభుత్వం అంగీకారం తెలిపింది. గ్యారంటీ కూడా ఇచ్చింది. నేరుగా ఆర్బీఐ నుంచే రుణం తాలూకు కిస్తీ జమ చేసుకునేలా షరతు విధించగా దానికీ అంగీకరించింది. ఆ తరువాతే త్రైపాక్షిక ఒప్పందం కుదిరింది. గత నెలాఖరులోగా రుణం మంజూరు అవుతుందని ఆశించింది. అలా జరగకపోవడంతో ఈ నెల రెండో వారంలో దిల్లీకి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో భేటీ అయ్యారు. హైదరాబాద్ మెట్రో రెండో దశకు అనుమతులతో పాటు ఐఆర్ఎఫ్‌సీతో కుదిరిన ఒప్పందం ప్రకారం రుణం విడుదలకు సహకరించాలని మనోహర్‌లాల్ ఖట్టర్‌ని కోరారు. అయినా కూడా విడుదల కాలేదు.వచ్చిన ఆదాయాన్ని మొదట మెట్రో నిర్వహణ, ఆ తరువాత రుణ చెల్లింపులు చేసేలానే ఐఆర్ఎఫ్‌సీతో ఒప్పందం కుదిరిందని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. మెట్రోకు నెలవారీగా టికెట్ల ద్వారా వచ్చే రాబడి, ప్రకటనలు, అద్దెల ద్వారా వచ్చే ఆదాయాన్ని పరిగణనలోకి తీసుకుని, రుణ వాయిదాలు చెల్లించగలరనే ధీమాతోనే 6 నెలల చర్చల అనంతరం ఐఆర్ఎఫ్‌సీ రుణం మంజూరు చేసిందని తెలిపాయి.'రుణ మంజూరులో ఆలస్యానికి కారణాలు చెప్పడం లేదు. ఇంక ఏమైనా సాంకేతిక వివరాలు కావాలని కూడా ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ అధికారికంగా అడగలేదు. అంతర్గతంగా విచారణ చేస్తే రైల్వే మంత్రిత్వశాఖ నుంచి క్లియరెన్స్ కావాలని అంటున్నారు' అని ఓ ఉన్నత అధికారి తెలిపారు. రూ.13,527 కోట్ల రుణాన్ని మంజూరు చేసే అధికారం కేవలం ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్ఎఫ్‌సీ) అధికారులకు ఉండదని, సంబంధిత బోర్డు, కేంద్ర ప్రభుత్వం, మంత్రిత్వశాఖ ఆమోదం తరువాతే ఒప్పందం దశకు వచ్చిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

# రౌడీషీటర్ సాయికృష్ణ అదృశ్యం కేసు

**కృష్ణలంక సీఐ నాగరాజు సస్పెన్షన్ వేటు**

**సీసీ ఫుటేజీని భద్రపరచాలన్న పిటిషన్‌పై గురువారం న్యాయస్థానంలో వెలువడనున్న ఉత్తర్వులు**

**సీసీ ఫుటేజీని భద్రపరచమని ఆదేశాలివ్వాలని న్యాయస్థానాన్ని కోరిన పిటిషనర్ తరఫున న్యాయవాది**



విజయవాడ నగరానికి చెందిన రౌడీషీటర్ గాదె సాయికృష్ణ అదృశ్యం వ్యవహారంలో కృష్ణలంక పోలీస్ స్టేషన్లోని సీసీ ఫుటేజీని భద్రపరచాలన్న పిటిషన్‌పై గురువారం న్యాయస్థానంలో ఉత్తర్వులు వెలువడనున్నాయి. సాయికృష్ణ తల్లి దాఖలు చేసిన ఈ పిటిషన్ గురువారం విచారణకు వచ్చింది.స్టేషన్‌లోని సీసీ ఫుటేజీతో పాటు సాయికృష్ణ, ఆయన తల్లి మొబైల్ నంబర్లకు సంబంధించిన కాల్ డేటాను కూడా భద్రపరచాలని పిటిషన్‌లో న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. తన నుంచి పోలీసులు ఫోన్ తీసుకున్నారని, దాని ద్వారా ఎవరెవరికి కాల్స్ చేశారో తెలియాల్సి ఉందని ఆమె పేర్కొన్నారు. పిటిషనర్ తరఫున న్యాయవాది సతీష్ వాదనలు వినిపిస్తూ మార్కాపురం నుంచి సాయికృష్ణను పోలీసులు తీసుకువచ్చి, కృష్ణలంక స్టేషన్‌లో చిత్రహింసలకు గురిచేసి మాయం చేశారని వాదించారు. ఈ వ్యవహారంలో అసలు వాస్తవాలు వెలుగులోకి రావాలంటే సీసీ కెమెరా ఫుటేజీని భద్రపరచ్చమని ఆదేశాలివ్వాలని కోరారు.మరోవైపు, పోలీసుల తరఫు వాదనలు వినిపించేందుకు ప్రత్యేక పీపీ (పబ్లిక్ ప్రాసిక్యూటర్) వస్తారని, అందుకోసం కొంత సమయం కావాలని కోరారు. దీనిపై పిటిషనర్ తరఫు న్యాయవాది తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా వెంటనే స్పందించి ఉత్తర్వులు ఇవ్వాలని, లేనిపక్షంలో సీసీ ఫుటేజీని మాయం చేసే అవకాశం ఉందని న్యాయవాది సతీష్ వాదించారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయాధికారి దీనిపై గురువారం ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు ప్రకటించారు.విజయవాడకు చెందిన రౌడీషీటర్ గాదె సాయికృష్ణ అదృశ్యం కేసులో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న కృష్ణలంక సీఐ నాగరాజును సస్పెండ్ చేశారు. ఈ మేరకు విజయవాడ సీపీ రాజశేఖరబాబు బుధవారం రాత్రి ఉత్తర్వులిచ్చారు. ఈ వ్యవహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఘటనకు సంబంధించి సీఎం చంద్రబాబు డీజీపీ హరీష్ గుప్తాతో అత్యున్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, సీఐ నాగరాజును తక్షణమే సస్పెండ్ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.ఈ నేపథ్యంలోనే సీపీ రాజశేఖరబాబు సస్పెన్షన్‌కు ఉత్తర్వులు జారీ అయ్యాయి. సాయికృష్ణ అదృశ్యం వ్యవహారంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేయడంతో అంతకుముందే సీఐ నాగరాజును ఏలూరు రేంజ్ వీఆర్‌కు పంపుతూ సీపీ ఆదేశాలు ఇచ్చారు. దీంతో ఆయన కృష్ణలంక స్టేషన్ నుంచి రిలీవ్ అయ్యారు. తాజా పరిణామాల నేపథ్యంలో నాగరాజు సస్పెన్షన్ ఉత్తర్వుల కాపీని ఆయనకు అందజేయాల్సిందిగా ఏలూరు రేంజ్ ఐజీ అశోక్‌కుమార్‌కు విజయవాడ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం నుంచి పంపించారు.

# పానీ పూరి తిని పలువురు చిన్నారులకు అస్వస్థత

**24కు చేరిన బాధితుల సంఖ్య**

**రెండ్రోజుల వ్యవధిలో 24కు చేరిన పానీ పూరి బాధితుల సంఖ్య**

**రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలంలో ఘటన**

**కలుషిత నీరు, అపరిశుభ్రమైన వాతావరణంలో తయారైన వాటిని తీసుకోవద్దంటున్న వైద్యులు**



రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం కేసీఆర్‌నగర్, అంకుశాపూర్‌లో రెండ్రోజుల వ్యవధిలో పానీపూరి తిని 24 మంది అస్వస్థతకు గురయ్యారు. దీంట్లో పలువురు చిన్నారులు కూడా ఉన్నారు. కలుషిత నీరు, అపరిశుభ్రమైన వాతావరణంలో తయారు చేసిన ఆహార పదార్థాలను తీసుకోవడమే దీనికి కారణమని ఆహార కల్తీ నిరోధక, వైద్య ఆరోగ్య శాఖ ప్రాథమిక పరిశీలనలో తేలింది.పానీ పూరి తిని పలువురు చిన్నారులు అస్వస్థతకు గురైన ఉదంతంలో బాధితుల సంఖ్య 24కు చేరింది. తంగళ్లపల్లి మండలం కేసీఆర్ నగర్‌లో సోమవారం సాయంత్రం సుమారు 30 మంది పిల్లలు పానీ పూరి తినగా, వారిలో 20 మంది మంగళవారం కడుపునొప్పి, వాంతులు, విరేచనాలకు గురయ్యారు. వీరికి సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. బుధవారం మరో నలుగురు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. బాధితుల్లో ఒకరు కేసీఆర్‌నగర్‌కు చెందిన వారు కాగా, మరో ముగ్గురు అంకుశాపూర్ గ్రామానికి చెందిన చిన్నారులు ఉన్నట్లు పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ నవీన్ తెలిపారు.పానీపూరిలో కలుషిత నీటిని ఉపయోగించడంతో ఈ సమస్య వచ్చినట్లు వైద్యులు తెలిపారు. ఎవరికీ ప్రాణాపాయం లేదని, మరో 24 గంటల్లో అందరినీ వారి ఇళ్లకు పంపిస్తామని తెలిపారు. చిన్నారుల మలాన్ని పరీక్షకు పంపించామని, నివేదిక రెండు రోజుల్లో వస్తుందని ప్రాంతీయ వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ తెలిపారు.ఈ ఘటన నేపథ్యంలో డాక్టర్లు కేసీఆర్ నగర్‌లో బుధవారం ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్, డాక్టర్ నాగేంద్ర బాబు, పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ స్నేహ కేసీఆర్ నగర్‌ను సందర్శించి పరిశుభ్రత, తాగునీటి వనరుల నాణ్యతను పరిశీలించారు. ప్రజలు స్వచ్ఛమైన తాగు నీటినే ఉపయోగించాలని సూచించారు. పారిశుద్ధ్య చర్యలను మరింత పకడ్బందీగా అమలు చేయాలని స్థానిక ప్రజాప్రతినిధులకు చెప్పారు.చిన్నారులు అస్వస్థతకు గురైన ఘటనపై స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వెంటనే స్పందించారు. స్థానిక నాయకులకు ఫోన్ చేసి వారి నుంచి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని నిత్యం పర్యవేక్షించాలని సిరిసిల్ల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు తోట ఆగయ్యకు కేటీఆర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఆయన ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు కొండూరు రవీందర్ రావు, చీటీ నర్సింగరావు, జిందం చక్రపాణి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ జిందం కళ తదితరులు ఉన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులను కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ సైతం పరామర్శించారు.కేసీఆర్ నగర్ కాలనీలో పానీపూరి తిన్న 32 మంది పిల్లలు అస్వస్థతకు గురయ్యారన్న విషయం తెలిసి తీవ్ర ఆందోళన చెందినట్లు కేంద్రమంత్రి బండి సంజయ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. బాధిత పిల్లలు, వారి తల్లిదండ్రులతో మాట్లాడి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. పిల్లలందరూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఆహార కల్తీ ఘటనలు ఇటీవల తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. వాతావరణ మార్పులు కల్తీ ఆహార పదార్థాలపై ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా ఆరోగ్యం గుల్లవుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. డయేరియా, వాంతులు, టైఫాయిడ్, హెపటైటిస్-ఎ, కడుపునొప్పి విరేచనాలు వంటి వ్యాధులు చుట్టుముడతాయి. ఇలాగే దీర్ఘకాలం కొనసాగితే క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. ఇటీవల సిరిసిల్ల, వేములవాడ పట్టణాలతో పాటు గ్రామాల్లోనూ కల్తీ ఆహార పదార్థాలు వెలుగు చూశాయి.

## తినే ఆహారమే కాదు ఈ అలవాట్లు కూడా పురుషులో

## .. స్పెర్మ్ కౌంట్ తగ్గించేస్తాయట.. తస్మాత్ జాగ్రత్త సుమా..




తినే ఆహారానికి, స్పెర్మ్ కౌంట్ కి మధ్య సంబంధం ఉందా? అంటే అవును అని చెప్పాలి. ఈ రెండిటికి మధ్య సంబంధం తప్పకుండా ఉంది. సరైన ఆహారం తినకపోయినా, తప్పుడు ఆహారాలు తినడం వల్ల స్పెర్మ్ కౌంట్ తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు. కనుక పురుషులు లైంగిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సరైన సమయంలో సరైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. ఆరోగ్యకరమైన స్పెర్మ్ కౌంట్‌ను నిర్వహించడానికి ఏమి తినాలో? ఏమి తినకూడదో డాక్టర్ సుదీప్ సమంత్ చెప్పిన విషయాలను గురించి ఈ రోజు తెలుసుకుందాం.. స్పెర్మ్ కౌంట్‌ను నిర్వహించడానికి లేదా పెంచడానికి మొదటి నియమం సరైన జీవనశైలి. అంటే ఏడు నుంచి ఎనిమిది గంటలు గాఢంగా నిద్రపోవడం, ఒత్తిడి లేకుండా ఉండటం. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం. పురుషుడు ఎంత చురుగ్గా ఉంటే.. అతని స్పెర్మ్ కౌంట్ అంత ఎక్కువగా ఉంటుంది. వైద్యుల అభిప్రాయం ప్రకారం మద్యం స్పెర్మ్ కౌంట్ కి అతి పెద్ద విలన్. అధికంగా మద్యం సేవించడం వల్ల స్పెర్మ్ కౌంట్ ఎక్కువగా దెబ్బతింటుంది. అయితే మద్యం తాగడం మాత్రమే కాదు అతిగా ధూమపానం చేయడం వల్ల కూడా స్పెర్మ్ కౌంట్ తగ్గుతుంది. చిప్స్ వంటి ఫాస్ట్ ఫుడ్ ను క్రమం తప్పకుండా తినేవారిలో వీర్యకణాల సంఖ్య వేగంగా తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు.

### లక్ష్మీదేవి అనుగ్రహం కావాలంటే వెంటనే ఈ అలవాట్లకు స్వస్తి చెప్పండి

స్పెర్మ్ కౌంట్‌ను ఎలా నిర్వహించాలంటేజ ఏ

ఉదయాన్నే నిద్ర లేచి తేలికపాటి వ్యాయామం చేయండి. రోజూ జిమ్‌కి వెళ్తే చాలా మంచిది. రోజంతా చురుకుగా, ప్రశాంతంగా గడపండి.

తినే ఆహారంలో పుష్కలంగా కూరగాయలు చేర్చుకోండి. రోజుకు కనీసం ఒక పండు తినండి. మీరు పుచ్చకాయ, ఆపిల్, జామ తినవచ్చు.

ఒత్తిడిని తగ్గించుకోండి. మొబైల్ వాడకాన్ని తగ్గించండి.

మానసికంగా ప్రశాంతంగా ఉండేలా పుస్తకాలు చదవండి . సినిమాలు చూడండి.

మరిన్ని లైఫ్ స్టైల్ న్యూస్ కోసం క్లిక్ చేయండి..

## రాగిజావ రోజూ తాగుతున్నారా లాభాలు సరే నష్టాలు తెలిస్తే..



ప్రతిరోజూ రాగిజావను తీసుకోవచ్చు. అయితే దీనికంటూ ఓ టైమ్ ఫిక్స్ చేసుకోవాలి. ఎప్పుడుపడితే అప్పుడు తాగటం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. రాగి జావను ఉదయం తీసుకుంటే చాలా మంచిది. కానీ రాత్రిపూట తీసుకోవడం మంచిది కాదని సూచిస్తున్నారు. అలాగే, మూత్రపిండాల్లో రాళ్లు లేదా మూత్ర విసర్జన సమస్యలు ఉన్నవారు కూడా దీనికి దూరంగా ఉంటే మంచిదని అంటున్నారు. రోజూ రాగిజావ తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిది. మంచి పోషకాలను కలిగి ఉంటుంది. విటమిన్లు, మినరల్స్, కార్బోహైడ్రేట్‌లు, ఫైబర్‌లు, కొవ్వులు, ప్రొటీన్‌ల వంటి అన్ని అవసరమైన స్థూలపోషకాలను కలిగి ఉంటుంది. ప్రతిరోజూ రాగిజావను తీసుకోవచ్చు. అయితే దీనికంటూ ఓ టైమ్ ఫిక్స్ చేసుకోవాలి. ఎప్పుడుపడితే అప్పుడు తాగటం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. రాగి జావను ఉదయం తీసుకుంటే చాలా మంచిది. కానీ రాత్రిపూట తీసుకోవడం మంచిది కాదని సూచిస్తున్నారు. ఇక మూత్రపిండాల్లో రాళ్లు లేదా మూత్ర విసర్జన సమస్యలు ఉన్నవారు రాగిజావకు దూరంగా ఉంటేనే మంచిది. బరువు పెరగాలనుకునేవారు రాగి జావను ఎక్కువగా తీసుకోవద్దు. కొంచెంగా తీసుకోవచ్చు. ఎందుకంటే రాగజావ వినియోగంతో బరువు తగ్గే అవకాశం ఉంటుంది. రాగి జావ అధిక వినియోగం వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్, డయేరియా వచ్చే అవకాశముంది. కొందరికి దీని వల్ల కొందరిలో అలర్జీ వంటివి కూడా రావొచ్చు. థైరాయిడ్ సమస్యలు ఉన్నవారు రాగులు తినకపోవటం మంచిది. రాగిలో థైరాయిడ్ గ్రంథి సాధారణ పనితీరుకు ఆటంకం కలిగించే గోయిట్రోజెన్‌లతో నిండి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, రాగి జావ ఎక్కువగా తీసుకోవటం వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్, డయేరియా వంటి సమస్యలు వచ్చే అవకాశముందని చెబుతున్నారు. అలాగే, మూత్రపిండాల్లో రాళ్లు లేదా మూత్ర విసర్జన సమస్యలు ఉన్నవారు కూడా దీనికి దూరంగా ఉంటే మంచిదని అంటున్నారు. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

## సమ్మర్ స్పెషల్.. మామిడి పళ్లతో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే..



మామిడి పండ్లలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలున్నాయి. ఇది ఫ్రీ రాడికల్స్ ప్రభావాల నుండి చర్మాన్ని రక్షిస్తుంది. చర్మ కణాలు దెబ్బతినకుండా నివారిస్తుంది. మామిడి పండ్లలో ఉండే ఫైబర్ కంటెంట్ మిమ్మల్ని ఎక్కువ సేపు కడుపు నిండుగా ఉంచడంలో సహాయ పడుతుంది. అయితే, మామిడి పండ్లను ఎల్లప్పుడూ మితంగా తినాలి. పండ్లలో రారాజు మామిడి.. వేసవి కోసం అందరూ ఎదురు చూసేది మామిడి పండ్ల కోసమే అంటే ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. సమ్మర్ స్పెషల్ మామిడి పండ్లు కేవలం రుచికరంగా ఉండటమే కాకుండా శరీరానికి కూడా అనేక ముఖ్యమైన పోషకాలను అందిస్తాయి. మామిడి పండ్ల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావు. మామిడి పండ్లతో జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. మామిడి పండ్లలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది ఉబ్బరం, మలబద్ధకం, అజీర్ణం వంటి జీర్ణ రుగ్మతల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మామిడి పండ్లు తినటం వల్ల రోగనిరోధక శక్తిని పెంచుతుంది. సీజన్ వ్యాధులు దరిచేరకుండా శరీరానికి మంచి ఇమ్యూనిటి పవర్‌లా పనిచేస్తుంది. మామిడి పండ్లలో ఉండే విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచి ఇన్ఫెక్షన్లను నివారిస్తాయి. గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. మామిడి పండ్లలో ఉండే పొటాషియం, మెగ్నీషియం రక్తపోటును నియంత్రించడానికి మరియు ఆరోగ్యకరమైన హృదయనాళ వ్యవస్థకు తోడ్పడతాయి. అంతేకాదు.. మామిడి పండ్లలో విటమిన్ ఎ ఉంటుంది. ఇది కంటి చూపుకు మేలు చేస్తుంది. మంచి దృష్టికి విటమిన్ ఎ అవసరం. వయస్సు సంబంధిత కంటి వ్యాధులను నివారించడంలో ఇది ఎంతగానో సహాయపడుతుంది. మామిడి పండ్లలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలున్నాయి. ఇది ఫ్రీ రాడికల్స్ ప్రభావాల నుండి చర్మాన్ని రక్షిస్తుంది. చర్మ కణాలు దెబ్బతినకుండా నివారిస్తుంది. మామిడి పండ్లలో ఉండే ఫైబర్ కంటెంట్ మిమ్మల్ని ఎక్కువ సేపు కడుపు నిండుగా ఉంచడంలో సహాయ పడుతుంది. అయితే, మామిడి పండ్లను ఎల్లప్పుడూ మితంగా తినాలి. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

## దీనిని ఎడారి రాజు అని అంటారు..

## ఎక్కడ దొరికినా వదిలిపెట్టకండి.. ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలో తెలుసా..



వేసవి కాలం వచ్చిందంటే చాలు దాహార్తిని తీర్చుకోవడానికి ఎక్కువగా పుచ్చకాయని తినడానికి ఇష్టపడతారు. ఈ పండు శరీరాన్ని చల్లబరుస్తుంది. శరీరంలోని నీటి లోపాన్ని నివారిస్తుంది. అయితే ఇప్పుడు పసుపు పుచ్చకాయ కూడా మార్కెట్లోకి వచ్చింది. దీనిని ప్రజలు చాలా ఇష్టపడుతున్నారు. ఈ పసుపు పుచ్చకాయ భారతదేశంలో ఎక్కడి నుంచి వచ్చింది? ఇది శరీరానికి ఎలాంటి ప్రయోజనాలను అందిస్తుందో తెలుసుకుందాం. వేసవి కాలం రాగానే మార్కెట్లో వివిధ రకాల జ్యుసి పండ్లు సందడి చేస్తాయి. అటువంటి పండ్లలో పుచ్చకాయ ఒకటి. ఇది అద్భుతమైనది రుచిని కలిగి ఉండడమే కాదు శరీరాన్ని చల్లబరచడానికి కూడా చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. 'పుచ్చకాయ' అనే పదం వినగానే మనకు ఎరుపు రంగు పండు గుర్తుకు వస్తుంది. అయితే అతి తక్కువ మందికి మాత్రమే ఎరుపు రంగు పుచ్చకాయ మాత్రమే కాదు పుచ్చకాయకు మరో రూపం కూడా ఉందని తెలుసు. అదే పసుపు పుచ్చకాయ.. ఇప్పుడిప్పుడే భారతదేశంలో క్రమంగా ప్రాచుర్యం పొందుతోంది. ఈ పుచ్చకాయ బయట నుంచి చూస్తే ఎర్రటి పుచ్చకాయలా కనిపిస్తుంది, కానీ లోపల దీని గుజ్జు పసుపు రంగులో ఉంటుంది. ఇది రుచిలో కూడా చాలా బాగుంటుంది.ట వేసవి కాలం రాగానే మార్కెట్లో వివిధ రకాల జ్యుసి పండ్లు సందడి చేస్తాయి. అటువంటి పండ్లలో పుచ్చకాయ ఒకటి. ఇది అద్భుతమైనది రుచిని కలిగి ఉండడమే కాదు శరీరాన్ని చల్లబరచడానికి కూడా చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. 'పుచ్చకాయ' అనే పదం వినగానే మనకు ఎరుపు రంగు పండు గుర్తుకు వస్తుంది. అయితే అతి తక్కువ మందికి మాత్రమే ఎరుపు రంగు పుచ్చకాయ మాత్రమే కాదు పుచ్చకాయకు మరో రూపం కూడా ఉందని తెలుసు. అదే పసుపు పుచ్చకాయ.. ఇప్పుడిప్పుడే భారతదేశంలో క్రమంగా ప్రాచుర్యం పొందుతోంది. ఈ పుచ్చకాయ బయట నుంచి చూస్తే ఎర్రటి పుచ్చకాయలా కనిపిస్తుంది, కానీ లోపల దీని గుజ్జు పసుపు రంగులో ఉంటుంది. ఇది రుచిలో కూడా చాలా బాగుంటుంది.గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశంలోని చాలా మంది రైతులు పసుపు పుచ్చకాయ సాగు వైపు మొగ్గు చూపుతున్నారు, ఎందుకంటే భారతీయులు దీనిని చాలా ఇష్టపడుతున్నారు. దీనితో పాటు, దీని ఆరోగ్య ప్రయోజనాలు కూడా అద్భుతమైనవి. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడమే కాదు అనేక పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. పసుపు పుచ్చకాయ భారతదేశానికి ఎక్కడి నుంచి వచ్చింది, దానిని ఎలా పండిస్తారు. దీనిని తినడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలుసుకుందాం.. గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశంలోని చాలా మంది రైతులు పసుపు పుచ్చకాయ సాగు వైపు మొగ్గు చూపుతున్నారు, ఎందుకంటే భారతీయులు దీనిని చాలా ఇష్టపడుతున్నారు. దీనితో పాటు, దీని ఆరోగ్య ప్రయోజనాలు కూడా అద్భుతమైనవి. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడమే కాదు అనేక పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. పసుపు పుచ్చకాయ భారతదేశానికి ఎక్కడి నుంచి వచ్చింది, దానిని ఎలా పండిస్తారు. దీనిని తినడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలుసుకుందాం..భారతదేశంలో పసుపు పుచ్చకాయ ఎక్కడి నుంచి వచ్చిందంటే.. పసుపు పుచ్చకాయ జన్మ స్థలం ఆఫ్రికా. అక్కడ ఎరుపు రంగు పుచ్చకాయ ఎంత సహజంగా ఉంటుందో.. పసుపు రంగు పుచ్చకాయ కూడా అంతే సహజంగా ఉంటుంది. ఈ పుచ్చకాయను కొన్ని సంవత్సరాల క్రితం భారతదేశానికి దిగుమతి చేసుకుంది. ఇప్పుడు దేశంలోని కొన్ని ప్రాంతాలలో పండిస్తున్నారు. మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో కొంతమంది రైతులు దీనిని పండించి మార్కెట్‌కు తీసుకువస్తున్నారు. ఇది ఎక్కువగా ఎడారి ప్రాంతాలలో సాగు చేయబడుతుంది. అందుకే దీనిని ఎడారి రాజు అని కూడా పిలుస్తారు. భారతదేశంలో పసుపు పుచ్చకాయ ఎక్కడి నుంచి వచ్చిందంటే.. పసుపు పుచ్చకాయ జన్మ స్థలం ఆఫ్రికా. అక్కడ ఎరుపు రంగు పుచ్చకాయ ఎంత సహజంగా ఉంటుందో.. పసుపు రంగు పుచ్చకాయ కూడా అంతే సహజంగా ఉంటుంది. ఈ పుచ్చకాయను కొన్ని సంవత్సరాల క్రితం భారతదేశానికి దిగుమతి చేసుకుంది. ఇప్పుడు దేశంలోని కొన్ని ప్రాంతాలలో పండిస్తున్నారు. మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో కొంతమంది రైతులు దీనిని పండించి మార్కెట్‌కు తీసుకువస్తున్నారు. ఇది ఎక్కువగా ఎడారి ప్రాంతాలలో సాగు చేయబడుతుంది. అందుకే దీనిని ఎడారి రాజు అని కూడా పిలుస్తారు.సమృద్ధిగా యాంటీ ఆక్సిడెంట్లు: పసుపు పుచ్చకాయలో బీటా-కెరోటిన్ అనే యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది శరీరంలో విటమిన్ ఎగా మారుతుంది. ఈ మూలకం కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. వయస్సు పెరిగే కొద్దీ కళ్ళు బలహీనపడకుండా నిరోధిస్తుంది. ఇది చర్మ కణాలను మరమ్మతు చేయడం, ముడతలను తగ్గించడం ద్వారా చర్మాన్ని ప్రకాశవంతంగా, యవ్వనంగా ఉంచడంలో సహాయపడుతుంది. సమృద్ధిగా యాంటీఆక్సిడెంట్లు: పసుపు పుచ్చకాయలో బీటా-కెరోటిన్ అనే యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది శరీరంలో విటమిన్ ఎగా మారుతుంది. ఈ మూలకం కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. వయస్సు పెరిగే కొద్దీ కళ్ళు బలహీనపడకుండా నిరోధిస్తుంది. ఇది చర్మ కణాలను మరమ్మతు చేయడం, ముడతలను తగ్గించడం ద్వారా చర్మాన్ని ప్రకాశవంతంగా, యవ్వనంగా ఉంచడంలో సహాయపడుతుంది.శరీరానికి చల్లదనం, హైడ్రేషన్ అందిస్తుంది: వేసవిలో శరీర ఉష్ణోగ్రత పెరగడం ప్రారంభమవుతుంది. చెమట రూపంలో శరీరం నీరు కోల్పోతుంది. పసుపు పుచ్చకాయలో 90-92% నీరు ఉంటుంది. దీని కారణంగా ఇది శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. నిర్జలీకరణాన్ని నివారిస్తుంది. ఎండలో బయట పనిచేసే వారికి లేదా విపరీతమైన వేడితో ఇబ్బంది పడే వారికి ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. శరీరానికి చల్లదనం, హైడ్రేషన్ అందిస్తుంది: వేసవిలో శరీర ఉష్ణోగ్రత పెరగడం ప్రారంభమవుతుంది. చెమట రూపంలో శరీరం నీరు కోల్పోతుంది. పసుపు పుచ్చకాయలో 90-92% నీరు ఉంటుంది. దీని కారణంగా ఇది శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. నిర్జలీకరణాన్ని నివారిస్తుంది. ఎండలో బయట పనిచేసే వారికి లేదా విపరీతమైన వేడితో ఇబ్బంది పడే వారికి ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది: పసుపు పుచ్చకాయలో మంచి మొత్తంలో ఫైబర్ ఉంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది మలబద్ధకం సమస్యను తొలగిస్తుంది. కడుపును శుభ్రంగా ఉంచడంలో సహాయపడుతుంది. అదనంగా ఇది తేలికగా, సులభంగా జీర్ణమవుతుంది. ఇది కడుపు నిండుగా ఉంచుతుంది. గ్యాస్ లేదా అజీర్ణం సమస్య ఉండదు. జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది: పసుపు పుచ్చకాయలో మంచి మొత్తంలో ఫైబర్ ఉంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది మలబద్ధకం సమస్యను తొలగిస్తుంది. కడుపును శుభ్రంగా ఉంచడంలో సహాయపడుతుంది. అదనంగా ఇది తేలికగా, సులభంగా జీర్ణమవుతుంది. ఇది కడుపు నిండుగా ఉంచుతుంది. గ్యాస్ లేదా అజీర్ణం సమస్య ఉండదు.బరువు తగ్గడంలో సహాయం: బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్న వారికి పసుపు పుచ్చకాయ మంచి ఎంపిక. ఇందులో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అందుకే కడుపు త్వరగా నిండిపోతుంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఆకలి తగ్గుతుంది. తద్వారా తరచుగా తినే కోరికను నియంత్రించుకోవచ్చు. అంతే కాదు ఇది శరీరానికి అవసరమైన పోషణను కూడా అందిస్తుంది. బరువు తగ్గడంలో సహాయం: బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్న వారికి పసుపు పుచ్చకాయ మంచి ఎంపిక. ఇందులో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అందుకే కడుపు త్వరగా నిండిపోతుంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఆకలి తగ్గుతుంది. తద్వారా తరచుగా తినే కోరికను నియంత్రించుకోవచ్చు. అంతే కాదు ఇది శరీరానికి అవసరమైన పోషణను కూడా అందిస్తుంది.రోగనిరోధక శక్తిని ఇస్తుంది: పసుపు పుచ్చకాయలో విటమిన్ సి, విటమిన్ ఎ మంచి మొత్తంలో ఉంటాయి, ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఇది జలుబు, దగ్గు వంటి సాధారణ వ్యాధులతో పోరాడటానికి సహాయపడుతుంది. శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది. రోగనిరోధక శక్తిని ఇస్తుంది: పసుపు పుచ్చకాయలో విటమిన్ సి, విటమిన్ ఎ మంచి మొత్తంలో ఉంటాయి, ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఇది జలుబు, దగ్గు వంటి సాధారణ వ్యాధులతో పోరాడటానికి సహాయపడుతుంది. శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది.గుండెకు ప్రయోజనం, రక్తపోటు నియంత్రణ: ఈ పసుపు రంగు పుచ్చకాయలో సిట్రులైన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. ఇది రక్త నాళాల పని తీరుని మెరుగు పరిచి రక్తపోటును నియంత్రిస్తుంది. అలాగే ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తాయి. తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. గుండెకు ప్రయోజనం, రక్తపోటు నియంత్రణ: ఈ పసుపు రంగు పుచ్చకాయలో సిట్రులైన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. ఇది రక్త నాళాల పని తీరుని మెరుగు పరిచి రక్తపోటును నియంత్రిస్తుంది. అలాగే ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తాయి. తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

## ముఖానికి బాదం నూనె రాసుకుంటున్నారా..? అయితే, ఈ విషయాలు తెలుసుకోండి



బాదం నూనె స్నానం చేయడానికి ముందు శరీరానికి రాసుకొని బాగా మర్దన చేసుకోవటం వల్ల చర్మానికి మంచి నిగారింపు వస్తుందని చెబుతున్నారు. అయితే, ఇన్ని లాభాలున్న బాదం ఆయిల్ ముఖానికి అప్లై చేయటం వల్ల కొందరిలో కొన్ని సైడ్ ఎఫెక్ట్స్ ఉన్నాయని నిపుణులు సూచిస్తున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం... బాదం పప్పు ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తుందో అందరికి తెలుసు. అలాగే, బాదం నూనెలో కూడా అందం, ఆరోగ్యానికి మేలు చేసే గుణాలెన్నో ఉన్నాయంటున్నారు నిపుణులు. బాదంలో విటమిన్లు, పోషకాలు చర్మ సమస్యల్ని దూరం చేయడంలో సమర్థంగా పనిచేస్తాయని చెబుతున్నారు. బాదం నూనెతో జుట్టు చివర్లు చిట్లడం, పొడిబారడం వంటి సమస్యలు దరి చేరకుండా ఉంటాయి. బాదం నూనె స్నానం చేయడానికి ముందు శరీరానికి రాసుకొని బాగా మర్దన చేసుకోవటం వల్ల చర్మానికి మంచి నిగారింపు వస్తుందని చెబుతున్నారు. అయితే, ఇన్ని లాభాలున్న బాదం ఆయిల్ ముఖానికి అప్లై చేయటం వల్ల కొందరిలో కొన్ని సైడ్ ఎఫెక్ట్స్ ఉన్నాయని నిపుణులు సూచిస్తున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం బాదం నూనె ముఖానికి రాస్తే స్కిన్ డ్యామేజ్ అయ్యే అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. బాదం నూనెలోని కొన్ని అంశాలు చర్మంలో దురద, మంటను కలిగిస్తాయని చెబుతున్నారు. ఆయిలీ స్కిన్ ఉన్నవారు బాదం నూనె ముఖానికి రాస్తే మొటిమలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. కొంతమందికి బాదం అలెర్జీని కలిగిస్తుంది. నూనె రాస్తే చర్మం ఎర్రబడుతుంది, దురద, వాపు వస్తుంది. బాదం నూనె ముఖానికి రాయటం వల్ల ముఖం జిడ్డుగా అనిపిస్తుంది. దీనివల్ల ముఖం అందంగా కనిపించదు. ఆయిలీగా ఉంటుంది. అలాగే బాదం నూనె ముఖానికి రాసి ఎండలోకి వెళితే చర్మం రంగు మారుతుంది. చర్మం రంగు సరిగ్గా ఉండదు. అలోవెరా ఇలా రాస్తే, ముఖం మెరుస్తూ కనపడుతుంది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

## పరగడుపున మునగాకు నీటిని తాగితే ఊహించని ప్రయోజనాలు మీ సొంతం



మునగాకు లో విటమిన్లు ఎ, సి, ఇ, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. మునగాకు నీళ్ళు రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. విటమిన్ సి సమృద్ధిగా ఉండే మునగాకు నీళ్ళు జలుబు, దగ్గు, జ్వరం నుండి ఉపశమనం కలిగిస్తుంది. మునగాకు నీళ్ళు తాగడం వల్ల జీవక్రియ పెరిగి, ఆకలి తగ్గి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మునగ చెట్టులో ఎవరూ ఊహించని ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అందుకే ఆయుర్వేదంలో మునగాను అనేక చికిత్సలకు ఔషధంగా ఉపయోగిస్తుంటారు. ఒక్కమాటలో చెప్పాలంటే.. మునగను పోషకాహార శక్తి కేంద్రంగా చెబుతారు.మునగాకు, కాయల వాడకంతో రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. బరువును నియంత్రిస్తుంది. పోషకాలతో నిండిన మునగాకు నీళ్ళు రోజు తాగడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో ఇక్కడ తెలుసుకుందాం.. మునగాకు లో విటమిన్లు ఎ, సి, ఇ, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. మునగాకు నీళ్ళు రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. విటమిన్ సి సమృద్ధిగా ఉండే మునగాకు నీళ్ళు జలుబు, దగ్గు, జ్వరం నుండి ఉపశమనం కలిగిస్తుంది. మునగాకు నీళ్ళు తాగడం వల్ల జీవక్రియ పెరిగి, ఆకలి తగ్గి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మలబద్ధకం, విరేచనాలు, గ్యాస్ వంటి జీర్ణ సమస్యలను తగ్గించడంలో మునగాకు నీళ్ళు సహాయపడుతాయి. మునగాకు నీళ్ళలో ఐసోథియోసైనేట్లు ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. పాలీఫెనాల్, టానిన్లు, సాపోనిన్లు వంటివి మునగాకులో ఉంటాయి. రక్తపోటును తగ్గించడంలో సహాయపడే సమ్మేళనాలు మునగాకులో ఉంటాయి.

## ఎప్పుడు పడితే అప్పుడు పెరుగు తింటే ఏం జరుగుతుంది ఈ విషయం తెలియకపోతే ప్రమాదమే



వ్యాయామం వల్ల అధికంగా చెమట పడుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో వెంటనే పెరుగు తింటే జలుబు, దగ్గు వంటి సమస్యలు వస్తాయి. ఉదయాన్నే ఓ కప్పు పెరుగు తింటే మెటబాలిజం పెరుగుతుంది. ఎనర్జీగా ఉంటారు. పెరుగులోని ప్రోబయోటిక్స్ జీర్ణశక్తిని పెంచి గట్ హెల్త్‌ని కాపాడుతుంది. ఇందుకోసం హోల్ గ్రెయిన్స్, సెరల్స్‌తో కలిపి తీసుకోవచ్చు. అయితే, పెరుగును ఎప్పుడు పడితే అప్పుడు తింటే జలుబు, ఇతర అనారోగ్య సమస్యలు వస్తాయి. పెరుగు చల్లని గుణం కలిగి ఉండటం వల్ల, దానిని ఉదయం లేదా మధ్యాహ్నం భోజనంలో తీసుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఉదయం భోజనంలో పెరుగు తీసుకుంటే జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుది. ముఖ్యంగా శరీరంలో వేడి ప్రభావం తగ్గుతుంది. మధ్యాహ్నం పెరుగు తీసుకుంటే శరీరం చల్లగా ఉంటుంది. ముఖ్యంగా వేసవి వేడి నుండి శరీరాన్ని రక్షిస్తుంది. ఆహారం సులభంగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. రాత్రి పెరుగు తింటే దగ్గు, జలుబు వంటి సమస్యలు వస్తాయి. జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. దీనివల్ల పెరుగు జీర్ణం కావడం కష్టం అవుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో పెరుగు తింటే జీర్ణ సమస్యలు వస్తాయి. దీనివల్ల గ్యాస్, ఆమ్లత వంటి సమస్యలు వస్తాయి. వ్యాయామం వల్ల అధికంగా చెమట పడుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో వెంటనే పెరుగు తింటే జలుబు, దగ్గు వంటి సమస్యలు వస్తాయి. ఉదయాన్నే ఓ కప్పు పెరుగు తింటే మెటబాలిజం పెరుగుతుంది. ఎనర్జీగా ఉంటారు. పెరుగులోని ప్రోబయోటిక్స్ జీర్ణశక్తిని పెంచి గట్ హెల్త్‌ని కాపాడుతుంది. ఇందుకోసం హోల్ గ్రెయిన్స్, సెరల్స్‌తో కలిపి తీసుకోవచ్చు. అయితే, లాక్టోస్ అసహనం ఉన్న వారు నైట్ టైం పెరుగును అస్సలు తినకపోవడమే మంచిది. ఒక వేల ఇలాంటి వారు రాత్రిపూట పెరుగును తింటే కడుపు ఉబ్బరం, గ్యాస్, విరేచనాలు వంటి జీర్ణ సమస్యలను ఎదుర్కొవాల్సి వస్తుంది. లాక్టోస్ అసహనం ఉన్నవారు రాత్రిపూట పెరుగు తినకపోవడమే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

# హైదరాబాద్‌కు భారీ పెట్టుబడి రూ. 7 వేల కోట్ల పెట్టుబడికి కెనడా సిద్ధం



భారతదేశ డిజిటల్ మౌలిక సదుపాయాల రంగాన్ని మరింత బలోపేతం చేస్తూ హైదరాబాద్‌కు చెందిన అగ్రగామి డేటాసెంటర్ ఆపరేటర్ డేటాసెంటర్స్ లిమిటెడ్ ఒక భారీ పెట్టుబడి ఒప్పందాన్ని కుదుర్చుకుంది. దేశంలో క్లౌడ్, హైపర్‌స్కేల్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతలకు పెరుగుతున్న డిమాండ్‌ను అందుకోవడానికి కెనడా పెన్షన్ ప్లాన్ ఇన్వెస్ట్‌మెంట్ బోర్డ్ ఈ సంస్థలో ఏకంగా రూ. 7,000 కోట్ల (సుమారు 1 బిలియన్ కెనడియన్ డాలర్లు) వరకు పెట్టుబడి పెట్టడానికి అంగీకరించింది. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం భారత ఐటీ, డేటా నిల్వ మౌలిక సదుపాయాల రంగంలో ఒక మైలురాయిగా నిలవనుంది. ఈ భారీ పెట్టుబడి ప్రణాళికను రెండు భాగాలుగా విభజించారు. ఇందులో మొదటి భాగంగా, సీపీపీ ఇన్వెస్ట్‌మెంట్స్ ఇప్పటికే రూ. 44,914 కోట్ల ప్రీ-మనీ వాల్యుయేషన్‌తో కంపెనీలో 8.2 శాతం ఈక్విటీ వాటాను రూ. 4 వేల కోట్లకు కొనుగోలు చేసింది. ఇక రెండవ భాగం కింద భారతదేశవ్యాప్తంగా అత్యాధునిక హైపర్‌స్కేల్ డేటాసెంటర్ క్యాంపస్‌లను ఉమ్మడిగా అభివృద్ధి చేయడం కోసం రెండు సంస్థలు కలిసి ఒక జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేస్తున్నాయి. ఈ జాయింట్ వెంచర్ కోసం సీపీపీ ఇన్వెస్ట్‌మెంట్స్ అదనంగా రూ. 3 వేల కోట్లను కేటాయించింది. ఈ భాగస్వామ్యంలో కంట్రోల్స్ సంస్థ 52 శాతం మెజారిటీ వాటాను కలిగి ఉండగా, కెనడా పెన్షన్ ఫండ్ మిగిలిన 48 శాతం వాటాను కలిగి ఉంటుంది. భారతదేశంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ శకం ఇప్పటికే ప్రారంభమైందని, రాబోయే రోజుల్లో ఇది మరింత విస్తరించనుందని కంట్రోల్స్ వ్యవస్థాపకుడు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ శ్రీధర్ పిన్నపురెడ్డి ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. క్లౌడ్ సర్వీస్ ప్రొవైడర్లు, పెద్ద కార్పొరేట్ సంస్థల నుండి వస్తున్న డిమాండ్ స్పష్టంగా ఉందని, సీపీపీ ఇన్వెస్ట్‌మెంట్స్ వంటి అంతర్జాతీయ స్థాయి భాగస్వామ్యం తమ సామర్థ్యాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా పెంచుకోవడానికి ఎంతో సహాయపడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ జాయింట్ వెంచర్ ద్వారా నిర్మించబోయే మొట్టమొదటి భారీ హైపర్‌స్కేల్ డేటా సెంటర్ క్యాంపస్ బహుశా నవీ ముంబైలో ఏర్పాటయ్యే అవకాశం ఉందని ఆయన వెల్లడించారు. ాశ్రీంశీ =ఖుం ప్రభాస్ రియల్ ఎస్టేట్‌పై షాకింగ్ న్యూస్.. రూ.160 కోట్లతో అదిరిపోయే విల్లా.. మన హైదరాబాద్‌లోనే.. ప్రస్తుతం కంపెనీ వివిధ ప్రణాళికలు, అనుమతులు, నిర్మాణాల దశల్లో సుమారు 4.4 గిగావాట్ల సామర్థ్యం గల ప్రాజెక్టులను నిర్వహిస్తోందని, రాబోయే ఐదేళ్లలో మొత్తం సామర్థ్యాన్ని 5 గిగావాట్లకు చేర్చడమే లక్ష్యంగా పెట్టుకున్నామని కంపెనీ తెలిపింది. అలాగే రాబోయే రెండు మూడు సంవత్సరాల కాలంలో ప్రస్తుతం ఉన్న 11 నగరాల నెట్‌వర్క్‌ను 20 నుండి 22 నగరాలకు విస్తరించనున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ శివారు ప్రాంతాలైన చందన్‌వెల్లి, ఫ్యూచర్ సిటీలలో కంట్రోల్‌ఎస్ సంస్థ రెండు అతిపెద్ద క్యాంపస్‌లను నిర్మిస్తోంది. వీటి ప్రణాళికాబద్ధమైన సామర్థ్యాలు వరుసగా 1.4 గిగావాట్లు, 2 గిగావాట్లుగా ఉండనున్నాయి. ఈ భారీ విస్తరణ ప్రణాళికలకు అనుగుణంగా కంపెనీ తన నియామకాలను కూడా వేగవంతం చేస్తోంది. ప్రస్తుతం ఉన్న 1,850 మంది ఉద్యోగుల సంఖ్యను రాబోయే నాలుగు నెలల్లోనే సుమారు 3 వేల మందికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. సీపీపీ ఇన్వెస్ట్‌మెంట్స్ సీనియర్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు గ్లోబల్ హెడ్ ఆఫ్ రియల్ అసెట్స్ అయిన మాక్స్ బియాగోష్ మాట్లాడుతూ.. తమ అంతర్జాతీయ డేటాసెంటర్ వ్యూహంలో భారతదేశం అత్యంత కీలకమైన భాగమని స్పష్టం చేశారు. వేగవంతమైన హైపర్‌స్కేల్ విస్తరణ, దేశీయ క్లౌడ్ వృద్ధి మరియు సరికొత్త ఏఐ సాంకేతికతల కారణంగా భారతదేశంలో డేటాసెంటర్ మౌలిక సదుపాయాల అవసరం రోజురోజుకూ పెరుగుతోందని ఆయన అన్నారు. కంట్రోల్స్ సంస్థతో కుదిరిన ఈ దీర్ఘకాలిక భాగస్వామ్యం ద్వారా నాణ్యమైన డిజిటల్ మౌలిక సదుపాయాలను విస్తరించడమే కాకుండా, తమ కెనడియన్ పెన్షన్ చందాదారులకు, లబ్ధిదారులకు దీర్ఘకాలంలో స్థిరమైన విలువైన రాబడులను అందించడానికి వీలవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# బెంగళూరులో స్విగ్గీ కొత్త సంచలనం




హెల్త్ ఫ్రీక్స్ కోసం 'ఈట్‌రైట్' స్పెషల్ మెనూ!సిటీ లైఫ్‌లో బిజీగా ఉండే ఐటీ ఉద్యోగులకు, అర్బన్ కస్టమర్లకు ఆఫీస్ టైమ్‌లో టైమ్‌కి తినడమే ఒక పెద్ద టాస్క్. ఇక అందులోనూ హెల్తీ ఫుడ్ తినడం అంటే ఇంకా కష్టం. రోజువారీ జంక్ ఫుడ్‌కు దూరంగా ఉంటూ, డైట్ ఫాలో అవ్వాలనుకునే వారి కోసం ప్రముఖ ఫుడ్ డెలివరీ దిగ్గజం స్విగ్గీ ఒక సరికొత్త గుడ్ న్యూస్ చెప్పింది. బెంగళూరు సిటీ కోసం మాత్రమే ప్రత్యేకంగా 'ఈట్‌రైట్' రేంజ్‌ను సరికొత్త క్యూరేటెడ్ మెనూతో పరిచయం చేసింది. సిటీలోకి 'గుడ్‌నెస్ టు గో' ఎంట్రీ! ప్రముఖ రెస్టారెంట్ ఆపరేటర్ 'ఇంప్రెసారియో ఎంటర్‌టైన్‌మెంట్ అండ్ హాస్పిటాలిటీ' సంస్థ.. కేవలం ఆన్‌లైన్ డెలివరీ కోసమే 'గుడ్‌నెస్ టు గో' అనే సరికొత్త బ్రాండ్‌ను లాంచ్ చేసింది. ఇప్పటికే ఢిల్లీ, గురుగ్రామ్‌లలో సక్సెస్ అయిన ఈ బ్రాండ్.. ఇప్పుడు బెంగళూరు లోని కస్టమర్ల టేస్ట్‌కు తగ్గట్టుగా స్విగ్గీ వేదికగా అడుగుపెట్టింది. నిత్యం పరుగుల లంకలో ఉండే సిటీ జనాలు.. ఫ్రెష్, కన్వీనియంట్ , హెల్తీగా ఉండే రోజువారీ భోజనం కోసం చూస్తున్నారు. వారి కోసమే ఈ సరికొత్త మెనూ డిజైన్ చేశారు. మెనూలో ఏమేం స్పెషల్స్ ఉన్నాయి? ఈ బ్రాండ్ మెనూ అంతా ప్రధానంగా మూడు కేటగిరీల చుట్టూ తిరుగుతుంది. అవేంటంటే – సలాడ్లు, సూప్‌లు , పోక్ బౌల్స్ . ఆఫీసుల్లో వర్కడే లంచ్‌లకైనా, రాత్రి డిన్నర్లకైనా లేదా ఇంట్లో హ్యాపీగా తింటూ ఎంజాయ్ చేయడానికైనా ఇవి పర్ఫెక్ట్‌గా సెట్ అవుతాయి. ఇందులో ఉండే కొన్ని క్రేజీ ఆప్షన్స్ చూస్తే.. మెడిటరేనియన్ ఫలాఫెల్ సలాడ్ క్వినోవా స్ప్రౌట్ సలాడ్ టొమాటో బాసిల్ సూప్ ట్రఫుల్ మష్రూమ్ సూప్ చికెన్ ఫెన్నెల్ సూప్ ఇంప్రెసారియో గ్రూప్ ఎగ్జిక్యూటివ్ చెఫ్ శంసుల్ వాహిద్ మాట్లాడుతూ.. ఈ మెనూను కేవలం హెల్త్ మాత్రమే కాదు, టేస్ట్‌ను కూడా బ్యాలెన్స్ చేస్తూ రోజువారీ తినేలా చాలా జాగ్రత్తగా డెవలప్ చేశామని చెప్పారు. ఆర్డర్ చేసిన తర్వాత కస్టమర్ల దగ్గరకు వెళ్లేసరికి ఫుడ్ ఏమాత్రం పాడవకుండా, ఫ్రెష్‌గా ఉండేలా ప్యాకింగ్ డిజైన్ చేశారు. ట్రెండ్‌కు తగ్గట్టుగా అడుగులు ఇలాంటి డెలివరీ-ఫస్ట్ ఫార్మాట్‌లకు ప్రస్తుతం మార్కెట్‌లో విపరీతమైన డిమాండ్ ఉంది. ఎందుకంటే ప్రజలు తాము తినే ఆహారం పట్ల చాలా కాన్షియస్‌గా ఉంటున్నారు. "ప్రజలు తాము తినే ఆహారం బాగుండాలి అనుకుంటున్నారు, అదే సమయంలో అది ఎగ్జైటింగ్‌గా, సౌకర్యవంతంగా , కడుపు నింపేలా ఉండాలి" అని కంపెనీ చీఫ్ గ్రోత్ ఆఫీసర్ దివ్య అగర్వాల్ తెలిపారు. 2001లో ప్రారంభమైన ఇంప్రెసారియో గ్రూప్‌కు దేశవ్యాప్తంగా 20కి పైగా నగరాల్లో 60 కంటే ఎక్కువ రెస్టారెంట్లు ఉన్నాయి. మనకు బాగా తెలిసిన స్మోక్ హౌస్ డెలి, మోచా , యాంటీసోషల్ వంటి పాపులర్ బ్రాండ్స్ అన్నీ వీరివే. ఇప్పుడు బెంగళూరు లో లాంచ్ చేసిన ఈ కొత్త హెల్తీ ఫుడ్ సిరీస్ ఇన్స్టంట్ హిట్‌గా మారుతుందని మేనేజ్‌మెంట్ గట్టి నమ్మకంతో ఉంది. సో.. బెంగళూరు డైట్ లవర్స్, ఇంకెందుకు ఆలస్యం.. ఇప్పుడే స్విగ్గీ ఓపెన్ చేసి మీ హెల్తీ బౌల్‌ని ఆర్డర్ చేసేయండి!

# ఇరాన్ మీద బాంబుల దాడి ట్రంప్ హెచ్చరికలతో కూడిన తాజా మెలిక




టెహ్రాన్‌తో శాంతి ఒప్పందంపై సంతకం.. ఫ్రాన్స్‌లో జరిగిన జీ7 శిఖరాగ్ర సదస్సు వేదికగా అమెరికా, ఇరాన్ దేశాల మధ్య యుద్ధాన్ని ముగించే దిశగా ఒక చారిత్రాత్మక 14-అంశాల మధ్యంతర ఒప్పంద పత్రం విడుదలైంది. బుధవారం నుండి అధికారికంగా అమల్లోకి వచ్చిన ఈ తాత్కాలిక ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ ఇద్దరూ డిజిటల్‌గా సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం ఏప్రిల్‌లో ప్రకటించిన కాల్పుల విరమణను మరో 60 రోజులు పొడిగిస్తూ, శాశ్వత సంధి కోసం ఇరుపక్షాల మధ్యవర్తులు చర్చలు జరపడానికి వీలు కల్పించారు. ఐరోపా దేశాలతో సహా జీ7 నాయకులు ఈ శాంతి ప్రయత్నాన్ని స్వాగతించినప్పటికీ, అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌కు తనదైన శైలిలో కఠిన హెచ్చరికలు జారీ చేశారు. ×తీుఅ గనుక ఒప్పంద కట్టుబాట్లను ఉల్లంఘిస్తే వారిపై మళ్లీ బాంబుల వర్షం కురిపిస్తామని, ఉన్నతాధికారులను హతమారుస్తామని ఆయన హెచ్చరించారు. అయితే, గతంలో ఇరాన్ వద్ద ఉన్న బాలిస్టిక్ క్షిపణులన్నింటినీ నాశనం చేస్తానని చేసిన వాగ్దానాన్ని ట్రంప్ వెనక్కి తీసుకుంటూ.. ఇతర దేశాల వద్ద అవి ఉన్నప్పుడు ఇరాన్ వద్ద లేకపోవడం అన్యాయం అవుతుందని భిన్నమైన వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఈ తాత్కాలిక ఒప్పందంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఊరటనిచ్చే పలు కీలక నిర్ణయాలు ఉన్నాయి. ఇందులో భాగంగా లెబనాన్‌తో సహా అన్ని రంగాలలో యుద్ధాన్ని తక్షణమే నిలిపివేయడం, అంతర్జాతీయ ఇంధన రవాణాకు అత్యంత కీలకమైన హార్ముజ్ జలసంధి గుండా సముద్ర రవాణాన్ని పూర్తిగా పునఃప్రారంభించడం వంటి అంశాలను చేర్చారు. అలాగే ఇరాన్ ఓడరేవులపై అమెరికా విధించిన నావికా దిగ్బంధనాన్ని, ఆ దేశంపై ఉన్న అంతర్జాతీయ ఆర్థిక ఆంక్షలను ఎత్తివేయడంతో పాటు స్తంభింపజేసిన ఆస్తులను విడుదల చేయాలని నిర్ణయించారు. వీటికి తోడు ఇరాన్ ఆర్థిక పునరావాసం కోసం సుమారు 300 బిలియన్ డాలర్ల భారీ ప్రణాళికను కూడా ప్రకటించారు. దీనికి ప్రతిగా, తాము దశాబ్దాలుగా చెబుతున్నట్లుగా ఎలాంటి అణ్వాయుధాలను నిర్మించబోమని ఇరాన్ కూడా ఇందులో స్పష్టమైన హామీ ఇచ్చింది. హార్ముజ్ జలసంధి తిరిగి తెరుచుకోనుందనే సానుకూల వార్తలతో అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు ఒక్కసారిగా పడిపోయాయి. బ్రెంట్ క్రూడ్ ఫ్యూచర్స్ ధర ఏకంగా బ్యారెల్‌కు 80 డాలర్ల కంటే దిగువకు చేరి, యుద్ధం ప్రారంభమైన తర్వాత అత్యంత కనిష్ట స్థాయిని నమోదు చేసింది. అయితే, ఇరాన్ ప్రవర్తన సరిగ్గా లేకపోతే తాను మళ్లీ యుద్ధాన్ని ప్రారంభిస్తానని ట్రంప్ వ్యాఖ్యానించిన తర్వాత ధరలు తిరిగి 1 శాతం కంటే ఎక్కువ కోలుకున్నాయి. ాశ్రీంశీ =ఖుం ఇరాన్ చేతిలో అణుబాంబు కంటే అత్యంత శక్తివంతమైన ఆయుధం..హార్ముజ్‌పై బాంబు పేల్చిన అమెరికా.. విశ్లేషకుల ప్రకారం, ఐక్యరాజ్యసమితి అనుమతి లేకుండా ఇరాన్‌పై అమెరికా యుద్ధానికి వెళ్లడాన్ని ఐరోపా దేశాలు వ్యతిరేకించిన నేపథ్యంలో, ఈ యుద్ధం వల్ల ఇరాన్ మతపరమైన ప్రభుత్వం కూలిపోకపోగా, వారు తమ యురేనియం నిల్వలను లేదా బాలిస్టిక్ క్షిపణులను అప్పగించకుండానే బిలియన్ల డాలర్ల ఆంక్షల ఉపశమనాన్ని మరియు జలసంధిపై నియంత్రణను సాధించి పైచేయి సాధించారని భావిస్తున్నారు. ఇదే సమయంలో, లెబనాన్‌లో హిజ్బుల్లాను వెంబడించే విషయంలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు అనుసరిస్తున్న దూకుడు వ్యూహాలపై ట్రంప్ అసంతృప్తి వ్యక్తం చేశారు. లెబనాన్‌లో ఘర్షణల నిలిపివేత అనేది ఇరాన్ యొక్క ప్రధాన డిమాండ్ కాగా, నెతన్యాహు దీనికి నిరాకరిస్తుండటంపై ట్రంప్ స్పందిస్తూ, నెతన్యాహు కొంచెం మృదువుగా వ్యవహరించవచ్చని, హిజ్బుల్లాకు చెందిన వారు ఎవరైనా భవనంలోకి అడుగుపెట్టిన ప్రతిసారీ దాన్ని పూర్తిగా కూల్చివేయాల్సిన అవసరం లేదని సూచించారు. ఈ అంతర్జాతీయ చర్చలు ఇలా సాగుతుండగానే బుధవారం కూడా దక్షిణ లెబనాన్‌లో ఇజ్రాయెల్ దాడులు, హిజ్బుల్లా తిరుగుబాట్లు కొనసాగాయి.

# బిగ్ ఫండ్స్ సీక్రెట్ లీక్

## దేశంలోని 3 అతిపెద్ద మ్యూచువల్ ఫండ్స్ నమ్ముకున్న ఆ 5 షేర్లు ఇవే!





భారతీయ స్టాక్ మార్కెట్ లో ప్రస్తుతం స్మాల్‌క్యాప్ షేర్ల హవా నడుస్తోంది. లార్జ్‌క్యాప్ ఇండెక్స్ అయిన నిఫ్టీ 50 ఈ ఏడాది దాదాపు 8% పైగా పడిపోయినప్పటికీ.. నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 ఇండెక్స్ మాత్రం 4.3% లాభాలతో దూసుకుపోతోంది. ఇలాంటి టైమ్‌లో మార్కెట్ దిగ్గజాలైన ఫండ్ మేనేజర్లు ఎక్కడ డబ్బులు పెడుతున్నారనేది రిటైల్ ఇన్వెస్టర్లకు చాలా ముఖ్యం. తాజా డేటా ప్రకారం, ఇండియాలోనే అత్యంత పెద్దవైన మూడు స్మాల్‌క్యాప్ మ్యూచువల్ ఫండ్స్.. ఒకే ఐదు కంపెనీలపై విపరీతమైన నమ్మకంతో భారీగా పెట్టుబడులు పెట్టాయి. రూ. 1.51 లక్షల కోట్ల పూల్‌లో ఆ 5 షేర్ల హవా! దేశంలోనే అతిపెద్ద స్మాల్‌క్యాప్ స్కీమ్ అయిన నిప్పాన్ ఇండియా స్మాల్ క్యాప్ ఫండ్ (రూ. 74,600 కోట్లు), హెచ్‌డీఎఫ్‌సీ స్మాల్ క్యాప్ ఫండ్ (రూ. 38,800 కోట్లు), , ఎస్‌బీఐ స్మాల్ క్యాప్ ఫండ్ (రూ. 37,400 కోట్లు) – ఈ మూడు ఫండ్స్ కలిసి మొత్తం రూ. 1.51 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సొమ్మును మేనేజ్ చేస్తున్నాయి. విశేషం ఏంటంటే.. ఈ మూడు దిగ్గజ ఫండ్స్ ఒకే ఐదు అండర్-ది-రాడార్ (పెద్దగా ప్రచారంలో లేని) స్టాక్స్‌లో ఏకంగా రూ. 8,000 కోట్లు (దాదాపు 5.34% ఆస్తులు) ఇన్వెస్ట్ చేశాయి. ఆ ఐదు కంపెనీలు ఏంటో ఇప్పుడు చూద్దాం.. కృష్ణా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ : ఈ హాస్పిటల్ చైన్ షేర్లపై ఫండ్ మేనేజర్లకు అత్యధిక నమ్మకం ఉంది. ఈ మూడు ఫండ్స్ కలిసి ఇందులో రూ. 2,170 కోట్ల విలువైన షేర్లను హోల్డ్ చేస్తున్నాయి. ముఖ్యంగా ఎస్‌బీఐ స్మాల్ క్యాప్ తన ఫండ్ లో 2.50% వాటాను దీనికే కేటాయించింది. కల్పతరు ప్రాజెక్ట్స్ ఇంటర్నేషనల్ ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రా రంగంలోని ఈ కంపెనీలో మూడు ఫండ్స్ కలిపి రూ. 2,100 కోట్లు పెట్టాయి. సిటీ యూనియన్ బ్యాంక్ (జఖ్ఎ ఖఅఱశీఅ దీఝఅచి): బ్యాంకింగ్ రంగం నుండి ఈ షేర్ మూడో స్థానంలో నిలిచింది. దీనిపై మొత్తం రూ. 1,777 కోట్ల ఎక్స్‌పోజర్ ఉంది. పీవీఆర్ ఐనాక్స్ మల్టీప్లెక్స్ దిగ్గజం అయిన ఈ కంపెనీలో రూ. 1,000 కోట్ల పెట్టుబడులు ఉన్నాయి. కార్బోరండమ్ యూనివర్సల్ (ఝుతీఎశీతీబఅఎబఎ ఖఅఱజవతీళఝశ్రీ): ఇండస్ట్రియల్ సిరామిక్స్ తయారు చేసే ఈ సంస్థలో రూ. 990 కోట్లు ఇన్వెస్ట్ చేశారు. ఎస్‌బీఐ ఫండ్ మోస్ట్ అగ్రెసివ్! ఈ ఐదు స్టాక్స్‌పై ఎస్‌బీఐ స్మాల్ క్యాప్ ఫండ్‌కు గట్టి నమ్మకం ఉన్నట్లు కనిపిస్తోంది. ఎందుకంటే తన మొత్తం పోర్ట్‌ఫోలియోలో దాదాపు 10 శాతం వాటాను ఈ ఐదు షేర్లకే కేటాయించింది. హెచ్‌డీఎఫ్‌సీ ఫండ్ 6.64%, నిప్పాన్ ఫండ్ 2.49% చొప్పున కేటాయించాయి. గడిచిన 18 నెలల్లో జరిగిన మార్కెట్ కరెక్షన్ తర్వాత, ఈ స్మాల్ అండ్ మిడ్‌క్యాప్ కంపెనీల ఆదాయాలు 23% నుండి 36% వరకు బలంగా పెరగడమే ఫండ్ మేనేజర్లు వీటి వైపు మొగ్గు చూపడానికి కారణం. ఇన్వెస్టర్లు ఏం చేయాలి? ప్రస్తుతం స్టాక్ మార్కెట్ (ఠీఎని ఝుతీఎవ్) లో కొంత ఒడిదుడుకులు ఉన్న మాట వాస్తవమే. జేఎం ఫైనాన్షియల్ వంటి కొన్ని బ్రోకరేజ్ సంస్థలు స్మాల్‌క్యాప్స్ ప్రస్తుతం కొంచెం కాస్ట్‌లీగా (ాజవతీఝుశ్రీబవఎ) ఉన్నాయని హెచ్చరిస్తున్నప్పటికీ, లాంగ్ టర్మ్ ఇన్వెస్టర్లకు ఇదొక మంచి అవకాశమని నిపుణులు చెప్తున్నారు. టాప్ ఫండ్ హౌసెస్ ఒకే రకమైన స్టాక్స్‌ను ఎంచుకున్నాయంటే.. బాటమ్-అప్ రీసెర్చ్ ప్రకారం ఆ కంపెనీల ఫండమెంటల్స్ చాలా స్ట్రాంగ్‌గా ఉన్నాయని అర్థం. కాబట్టి, మార్కెట్ పడిపోయిన ప్రతిసారీ ఇలాంటి క్వాలిటీ షేర్లను కొద్దికొద్దిగా కొనుగోలు చేయడం మంచి స్ట్రాటజీ కావచ్చు!

# ఫోన్ సిగ్నల్ పోయిందా జాగ్రత్త మీ బ్యాంక్ అకౌంట్ ఖాళీ చేసే కొత్త సిమ్ క్లోనింగ్ దందా!



ఈ రోజుల్లో స్మార్ట్‌ఫోన్ వాడే ప్రతి ఒక్కరి మొబైల్ నెంబర్.. వారి బ్యాంక్ అకౌంట్లు, యూపీఐ ఐడీలు, సోషల్ మీడియా ప్రొఫైల్స్ , ఈమెయిల్స్‌తో లింక్ అయి ఉంది. మన డిజిటల్ లైఫ్‌కు ఈ నెంబరే కీలక ఆధారం. అయితే, సైబర్ నేరగాళ్లు ఇప్పుడు దీనినే పెట్టుబడిగా మార్చుకుంటున్నారు. ప్రస్తుతం ఇండియాలో "సిమ్ కార్డ్ క్లోనింగ్" లేదా "సిమ్ స్వాప్" అనే స్కామ్ విపరీతంగా పెరిగిపోతోంది. ఈ మోసంలో క్రిమినల్స్ మీ మొబైల్ నెంబర్‌ను వారి ఆధీనంలోకి తీసుకుని, నిమిషాల వ్యవధిలోనే మీ బ్యాంక్ అకౌంట్లలోని డబ్బునంతా ఊడ్చేస్తున్నారు. అందరూ ఇగ్నోర్ చేసే ఆ పెద్ద వార్నింగ్ సైన్ ఏంటి? ఈ సిమ్ స్వాప్ మోసంలో మనకు తెలియకుండానే మన నెంబర్ బ్లాక్ అయిపోతుంది. మీ ఫోన్‌లో అప్పటికప్పుడు నెట్‌వర్క్ సిగ్నల్ పూర్తిగా పోయి, చూపిస్తే అస్సలు లైట్ తీసుకోవద్దు. మీ చుట్టుపక్కల ఒకే నెట్‌వర్క్ వాడుతున్న మిగతా వాళ్లందరికీ సిగ్నల్ ఉండి, మీ ఫోన్‌లో మాత్రం చాలా సేపటి వరకు సిగ్నల్ రాకపోతే అది ఒక పెద్ద ప్రమాదానికి సంకేతం కావచ్చు. ఎందుకంటే, మీ నెంబర్‌ను హ్యాకర్లు తమ ఆధీనంలోకి మార్చుకున్నప్పుడు మీ ఫోన్‌లోని సిమ్ కార్డ్ ఇన్‌యాక్టివ్ (పనిచేయకుండా) అయిపోతుంది. అసలు ఈ స్కామ్ ఎలా జరుగుతుంది సైబర్ దొంగలు ముందుగా దొంగిలించిన మీ పర్సనల్ ఇన్ఫర్మేషన్ లేదా ఐడీ ప్రూఫ్ వివరాలను వాడుకుంటారు. వాటితో టెలికాం ఆపరేటర్లను (కస్టమర్ కేర్‌ను) నమ్మించి.. మీ సిమ్ కార్డ్ పోయిందని లేదా పాడైపోయిందని చెప్పి, మీ నెంబర్‌పై కొత్త సిమ్ కార్డును తీసుకుంటారు. ఆ కొత్త సిమ్ కార్డ్ ఆక్టివేట్ అవ్వగానే, మీ ఫోన్‌లో సిగ్నల్ కట్ అవుతుంది. ఆ తర్వాత క్రిమినల్స్ మీ బ్యాంకింగ్ యాప్స్ లేదా ఈమెయిల్స్ పాస్‌వర్డ్‌లను రీసెట్ చేయడానికి ట్రై చేస్తారు. దానికి వచ్చే ఓటీపీలు (ఠాం) అన్నీ నేరుగా హ్యాకర్ దగ్గరున్న కొత్త సిమ్ కార్డుకు వెళ్తాయి. దాంతో వాళ్లు చాలా ఈజీగా మీ అకౌంట్ల నుండి డబ్బులను ట్రాన్స్‌ఫర్ చేసేస్తారు. మిమ్మల్ని మీరు కాపాడుకోవడం ఎలా? ఈ ప్రమాదకరమైన స్కామ్ (ంఝుఎ) నుండి సురక్షితంగా ఉండటానికి సెక్యూరిటీ నిపుణులు కొన్ని ముఖ్యమైన చిట్కాలను చెప్తున్నారు.. యాప్ ఆధారిత అథెంటికేషన్: కేవలం ఎస్ఎంఎస్ ఓటీపీలపైనే ఆధారపడకుండా, గూగుల్ అథెంటికేటర్ వంటి యాప్ బేస్డ్ వెరిఫికేషన్‌ను ఎనేబుల్ చేసుకోండి. రహస్య వివరాలు దాచండి: ఫోన్ కాల్స్ లేదా మెసేజ్‌లలో ఎవరికీ మీ ఓటీపీలు, బ్యాంక్ అకౌంట్ వివరాలు, ఐడీ ప్రూఫ్ డాక్యుమెంట్లు లేదా సిమ్ వెరిఫికేషన్ కోడ్‌లను షేర్ చేయవద్దు. ముఖ్యంగా కస్టమర్ కేర్ ప్రతినిధులమని చెప్పే గుర్తుతెలియని వ్యక్తుల పట్ల చాలా జాగ్రత్తగా ఉండండి. సిమ్ పిన్ మీ ఫోన్ సెట్టింగ్స్‌లోకి వెళ్లి మీ సిమ్ కార్డుకు ఒక స్ట్రాంగ్ పిన్ నెంబర్ సెట్ చేసుకోండి. ఇది మీ సిమ్‌కు అదనపు రక్షణ ఇస్తుంది. సిగ్నల్ అకస్మాత్తుగా పోతే ఏం చేయాలి మీ మొబైల్ సిగ్నల్ అకస్మాత్తుగా పోయి, ఎంతసేపటికీ రాకపోతే.. ఏమాత్రం ఆలస్యం చేయకుండా వేరే ఫోన్ నుండి వెంటనే మీ టెలికాం కస్టమర్ కేర్‌కు కాల్ చేయండి. మీ నెంబర్‌పై ఏదైనా కొత్త సిమ్ రీప్లేస్‌మెంట్ రిక్వెస్ట్ ప్రాసెస్ అయిందేమో అడిగి తెలుసుకోండి. ఒకవేళ స్కామ్ జరిగిందని అనుమానం వస్తే, వెంటనే మీ బ్యాంకులకు సమాచారం ఇచ్చి అకౌంట్లను బ్లాక్ చేయించండి. అలర్ట్ అవ్వడం వల్ల మీ కష్టార్జితం దొంగల పాలు కాకుండా కాపాడుకోవచ్చు!

# సెబీ కీలక నిర్ణయం మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్టర్ల పెట్టుబడికి ఇక తిరుగులేదా



## కీలక సమావేశం జరగనుంది

మ్యూచువల్ ఫండ్ల ఇంట్రాడే రుణ నిబంధనలను సడలించే దిశగా ఈ భేటీలో నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. దీనివల్ల ఫండ్ హౌస్‌లు తమ నగదు అవసరాలను మరింత సులభంగా మేనేజ్ చేసుకోవచ్చు. పెట్టుబడిదారులకు చెల్లింపులు కూడా ఎలాంటి ఆటంకం లేకుండా సజావుగా జరుగుతాయి. ముఖ్యంగా డెట్ ఫండ్స్, ద్వారా ఇన్వెస్ట్ చేసేవారికి ఇది చాలా కీలకమైన వార్త. ప్రస్తుతం అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలకు స్వల్పకాలిక రుణాలపై కఠినమైన పరిమితులు ఉన్నాయి. దీనివల్ల నగదు అవసరమైనప్పుడు ఫండ్ హౌస్‌లు తమ ఆస్తులను హడావుడిగా అమ్మాల్సి వస్తోంది. ఇలా వేగంగా అమ్మడం వల్ల ఫండ్ విలువ తగ్గిపోయి ఇన్వెస్టర్లందరూ నష్టపోయే ప్రమాదం ఉంది. ఈ నిబంధనలను సడలించడం ద్వారా చీూఎని కాపాడటమే సెబీ ప్రధాన లక్ష్యం. ఫండ్ ధరలు స్థిరంగా ఉంటే మీ పెట్టుబడికి మరింత భద్రత లభిస్తుంది. సెబీ నిబంధనలు – మ్యూచువల్ ఫండ్లలో స్థిరత్వం లిక్విడ్ ఫండ్లలో రోజూ నగదు జమ చేయడం, విత్ డ్రా చేయడం వంటివి జరుగుతుంటాయి. ఒకేసారి ఎక్కువ మంది డబ్బు వెనక్కి తీసుకుంటే, ఫండ్ హౌస్‌లకు వెంటనే నగదు అవసరమవుతుంది. ఇంట్రాడే రుణాలు ఈ లోటును సులభంగా భర్తీ చేస్తాయి. దీనివల్ల మంచి బాండ్లను తక్కువ ధరకు అమ్మాల్సిన అవసరం ఉండదు. ఫలితంగా సాధారణ పెట్టుబడిదారులకు అందే రోజువారీ రాబడిలో స్థిరత్వం ఉంటుంది. సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ చేసేవారికి రాబడిలో స్థిరత్వం చాలా ముఖ్యం. ఫండ్ నిర్వహణ ఖర్చులు తగ్గితే, దీర్ఘకాలంలో పెట్టుబడిదారులకు ఎక్కువ లాభం చేకూరుతుంది. డెట్ ఫండ్స్ తమ రుణ ఖర్చులను ఆదా చేస్తే, ఆ ప్రయోజనం నేరుగా మీకే దక్కుతుంది. ఈ కొత్త పాలసీ లక్ష్యాలకు అనుగుణంగా ఉండటమే కాకుండా, సామాన్య కుటుంబాల్లో మ్యూచువల్ ఫండ్లపై నమ్మకాన్ని పెంచుతుంది. లిక్విడ్ ఫండ్ రక్షణ – డెట్ ఫండ్ ఇన్వెస్టర్ల లాభాలు ఈ క్రెడిట్ లైన్లపై సెబీ కొత్త పరిమితులను ఖరారు చేసే అవకాశం ఉంది. ఒకవేళ దీనికి ఆమోదం లభిస్తే, ఈ మార్పులు చాలా వేగంగా అమల్లోకి వస్తాయి. ఫండ్ హౌస్‌లు కూడా తమ సిస్టమ్స్‌ను దీనికి అనుగుణంగా అప్‌డేట్ చేసుకుంటాయి. పెట్టుబడిదారులు ప్రస్తుతం దీనికోసం ప్రత్యేకంగా ఏమీ చేయాల్సిన అవసరం లేదు. కేవలం మీ లిక్విడ్ ఫండ్ ఎక్స్‌పెన్స్ రేషియోలను గమనిస్తూ ఉంటే సరిపోతుంది. ఆర్థిక రంగంలో రిస్క్ మేనేజ్‌మెంట్‌ను మెరుగుపరిచే దిశగా సెబీ తీసుకుంటున్న గొప్ప నిర్ణయం ఇది. దీనివల్ల మ్యూచువల్ ఫండ్లు ఆకస్మిక విత్ డ్రాయల్స్ గురించి ఆందోళన చెందకుండా వృద్ధిపై దృష్టి పెట్టవచ్చు. భవిష్యత్తు కోసం పొదుపు చేసుకునే కుటుంబాలకు ఇది మరింత భరోసానిస్తుంది. స్థిరమైన ఫండ్ల ద్వారా మీ సంపద క్రమశిక్షణతో పెరుగుతుంది. ఈ సమావేశం ముగిసిన వెంటనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడనుంది.



# లంకా దహనం సీత చేస్తే..

అలియాభట్, శార్వరి వాఘ్ ప్రధాన పాత్రల్లో నటించిన ఫిమేల్ ఓరియెంటెడ్ స్పైథ్రిల్లర్ 'ఆల్ఫా' సినిమా ట్రైలర్‌ను బుధవారం విడుదల చేశారు. యశ్‌రాజ్ ఫిల్మ్ స్పై యూనివర్స్‌లో భాగంగా ఈ సినిమా రానుంది. ఇందులో అలియాభట్ గూఢచారి పాత్రలో కనిపించనుంది. దేశానికి వ్యతిరేకంగా 'ఆల్ఫా' పేరుతో ప్రతినాయకుడు నడిపే మిషన్‌ను అడ్డుకోవడమే లక్ష్యంగా అలియాభట్ బృందం చేసిన సాహసాలు ఏమిటన్నదే ఈ సినిమా ఇతివృత్తం. హై ఇంటెన్సిటీ యాక్షన్‌తో ట్రైలర్ ఆద్యంతం థ్రిల్‌ని పంచింది. బాబీడియోల్ క్రూరుడైన విలన్ పాత్రలో కనిపించాడు. 'సీత లంకాదహనం చేస్తే ఎలా ఉంటుందో చూడాలనుకుంటున్నారా' అంటూ అలియాభట్ చెప్పిన డైలాగ్ ట్రైలర్‌లో హైలైట్‌గా నిలిచింది. ఆదిత్యచోప్రా నిర్మాణంలో శివ్ రవాలీ దర్శకత్వం వహించిన ఈ సినిమా జూలై 3న ప్రేక్షకుల ముందుకురానుంది.




# మరో మార్క్ దాటేసిన 'పెద్ది'

రామ్ చరణ్ హీరోగా నటించిన 'పెద్ది' సినిమా మరో ఘనత సాధించింది. ఇప్పటికే ప్రేక్షకుల్ని అలరించిన ఈ చిత్రం.. ఇప్పుడు కలెక్షన్లలో రూ.400 కోట్ల మార్క్ ని అందుకుంది. ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చేసింది. పోస్టర్‌ని సోషల్ మీడియాలోనూ పంచుకున్నారు. విలేజీ స్పోర్ట్స్ డ్రామాగా తీసిన 'పెద్ది' సినిమాలో రామ్ చరణ్.. క్రికెటర్, రెజ్లర్, పారా రన్నర్‌గా కనిపించాడు. విడుదలకు ముందు చాలానే హైప్ ఏర్పడింది గానీ టాక్ మాత్రం తేడా కొట్టేసింది. సినిమా చూసిన చాలామంది రామ్ చరణ్ యాక్టింగ్ బాగుందని మెచ్చుకున్నారు కానీ కథ పరంగా లోటుపాట్లు ఎత్తిచూపారు. మరీ ముఖ్యంగా జాన్వీ కపూర్ చేసిన అచ్చియమ్మ పాత్రని చూపించిన విధానంపై విపరీతమైన విమర్శలు వచ్చాయి. దీంతో అనుకున్నంత వసూళ్లు రాలేదనేది వాస్తవం. జాన్వీ కపూర్ పాత్రకు సంబంధించిన సీన్స్ తీసేశారు. దర్శకుడు బుచ్చిబాబు కూడా సారీ చెప్పాడు. ఇలా ఎప్పటికప్పుడు వార్తల్లో నిలుస్తూ వచ్చిన 'పెద్ది' సినిమా ఎట్టకేలకు రూ.400 కోట్ల కలెక్షన్ల మార్క్‌ని అయితే దాటేసింది. ఈ ఏడాది అత్యధిక వసూళ్లు సాధించిన తెలుగు చిత్రంగా ఇది ఘనత సాధించింది. మరి రూ.500 కోట్లు వస్తాయా అంటే సందేహమే. ఎందుకంటే థియేటర్లలో ఈ చిత్రం హవా దాదాపుగా తగ్గిపోయింది. మరో రెండు వారాలు ఆగితే ఓటీటీలోకి కూడా వచ్చేస్తుంది. అదే టైంలో స్కూల్స్ కూడా తెరిచేశారు కాబట్టి ఫ్యామిలీ ఆడియెన్స్ థియేటర్లకు వచ్చే అవకాశం పెద్దగా లేదని చెప్పొచ్చు.

# 'మైసా'లో నక్సలైట్‌గా?

అగ్ర కథానాయిక రష్మిక మందన్న నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'మైసా' నిర్మాణం నుంచే ప్రేక్షకుల్లో ఆసక్తినిరేకెత్తిస్తున్నది. ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాల్లో రష్మిక ఫెరోషియస్ లుక్స్‌తో సర్‌ప్రైజ్ చేసింది. ఈ సినిమాలో ఆమె గోండు తెగకు చెందిన గిరిజన మహిళ పాత్రను పోషిస్తున్నది. కెరీర్‌లో తొలిసారి ఫుల్‌లెంగ్త్ యాక్షన్ రోల్‌చేస్తుండటంతో ఈ సినిమా విషయంలో రష్మిక మందన్న ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నది. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రంలో ఆమె నక్సలైట్ పాత్రలో కనిపించనుందని తెలిసింది. వ్యవస్థపై ధిక్కార స్వరం వినిపించే ధీరోదాత్తురాలైన గిరిజన మహిళగా ఆమె పాత్ర అత్యంత శక్తివంతంగా సాగుతుందని చెబుతున్నారు. అయితే ఆమె పాత్ర తాలూకు అసలైన వివరాలు తెలియాలంటే చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే. రవీంద్ర పుల్లె దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. పాన్ ఇండియా రిలీజ్ కానుంది.





# సేవ్ ది టైగర్స్' సీజన్ 3 ప్రీమియర్ సక్సెస్

సోమవారం సాయంత్రం హైదరాబాద్ ఏఎమ్‌బీ సినిమాస్‌లో 'సేవ్ ది టైగర్స్ సీజన్ 3' గ్రాండ్ ప్రీమియర్ వేశారు. దీనికి అద్భుతమైన స్పందన లభించింది. పలువురు సెలబ్రిటీలు ఈ వేడుకకు హాజరు కాగా వారితో పాటు అతిథులు, నటీనటులు, సాంకేతిక బృందం.. ఇలా అందరూ కలిసి సీజన్3ని ఎంజాయ్ చేశారు. సేవ్ ది టైగర్స్ 3 స్పెషల్ సెలబ్రిటీ ప్రీమియర్ వేడుకలో హీరో సందీప్ కిషన్, కామాక్షి భాస్కర్ల, రాగ్ మయూర్, బిగ్ బాస్ తెలుగు 5 విజేత వీజే సన్నీ, కళ్యాణ్ పడాలా (బిగ్ బాస్ సీజన్ 9 విజేత), చైతన్య రావు, వెంకటేష్ కాకుమాను, కార్తిక్ రత్నం, ఆదిత్య మండల, శ్రీనాథ్ మాగంటి, జబర్దస్త్ కమెడియన్ ముక్కు అవినాష్, నిరుపమ్, కిరీటి దామరాజు, మానస్ తదితరుల పాల్గొన్నారు. సేవ్ ది టైగర్స్ సీజన్ 3.. ఈ శుక్రవారం నుంచి జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ కానుంది.

PUBLISHED AND OWNER BY AVANAGANTI ANIL KUMAR Published at 3-83/A, BADANGPET, BALAPUR, RANGAREDDY District TELANGANA - 500058. Printed at SMILYSONLINE 6-7-48, VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District, TELANGANA - 500070. EDITOR AVANAGANTI ANIL KUMAR PRGI NO. : TGTEL/26/A2290 , CELL : 9133444314